ప్రజాశక్తి
గురువారం 27 ఏప్రిల్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు



పెదకూరపాడు రోడ్ షోలో మాట్లాడుతున్న చంద్రబాబు

అబద్దాలతో అధికారంలోకి వచ్చిన జగన్

సత్తెనపల్లిలో చంద్రబాబు విమర్శలు - మంత్రి అంబటి అవినీతిపై ధ్వజం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి/సత్తెనపల్లి రూరల్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అబద్ధాలు చెప్పి, అక్రమాలు చేసి అధికారంలోకి వచ్చారని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో బుధవారం జరిగిన సభలో చంద్రబాబు మాట్లాడారు. వైఎస్ వివేక హత్య, కోడికత్తి కేసుల్లో తనపై లేనిపోని ఆరోపణలు చేసిన జగన్ ప్రజల నుంచి సానుభూతి పొందారని, పింక్ డైమండ్ తన ఇంట్లో ఉందని జగన్ తప్పుడు ప్రచారం చేసి రాజకీయంగా లబ్ధి పొందారని అన్నారు. కానీ వాస్తవాలు ప్రజలకు ఇప్పుడు తెలుస్తున్నాయని అన్నారు. వివేకా హత్యపై సొంత చెల్లి వ్యాఖ్యలకు జగన్ సమాధానం చెప్పాలన్నారు. కోడి కత్తి డ్రామా ఆడిన జగన్‌పై ఎన్ఐఎ స్పష్టంగా చెప్పారని, ఆ కేసులో నిందితుడికి టిడిపికి సంబంధం లేదని దర్యాప్తు సంస్థ అధికారులు తేల్చారని అన్నారు. ఉద్యోగులకు తాను 42 శాతం ఫిట్‌మెంట్ ఇస్తే జగన్ 23 శాతం ఇచ్చారని చెప్పారు. పట్టణాల్లో ఆస్తిపన్ను ఏటా 15 శాతం పెంచుతున్నారని, తాను ఇసుక ఉచితంగా ఇస్తే ఇప్పుడు ▶ 2లో

ఇంటర్‌లో ద్వితీయం

- ప్రథమ సంవత్సరంలో 63 శాతం, ద్వితీయ సంవత్సరంలో 78 శాతం ఉత్తీర్ణత
- ఉత్తీర్ణతలో బాలికలే ముందజ

ప్రజాశక్తి - గుంటూరు

ఇంటర్ పరీక్షా ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదిన విడుదల చేసిన ఫలితాల్లో ఉత్తీర్ణత శాతంలో రాష్ట్రంలో గుంటూరు జిల్లా, ఇంటర్ మొదటి సంవత్సరంలో మూడో స్థానం, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. కోవిడ్ వల్ల గతేడాది అందర్నీ ఉత్తీర్ణులుగా ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ప్రథమ సంవత్సరంలో ఉత్తీర్ణత తగ్గింది. ద్వితీయ సంవత్సరంలో పెరిగింది.

ఈ ఏడాది మార్చి 15 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకూ ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. ప్రథమ సంవత్సరం విద్యార్థులు బాలురు 23,412 మందికిగాను 15,184 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 22,798 మందికిగాను 16,219 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 65 శాతం, బాలికలు 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. మొత్తం 46,210 మందికిగాను 31,403 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రథమ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో గుంటూరు జిల్లా మూడో స్థానంలో నిలిచింది.

ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో బాలురు 20,220 మందికిగాను 15110 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలికలు 19,261 మందికి గాను 15,673 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలురు 75 శాతం, బాలికలు 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 39,481 మంది పరీక్షకు హాజరు కాగా 30783 మంది ఉత్తీర్ణులయ్యారు. 78 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిచింది. 2020 పలితాలతో పోలిస్తే మొదటి సంవత్సరంలో రెండు శాతం తక్కువగా, ద్వితీయ సంవత్సరంలో రెండు శాతం ఉత్తీర్ణత పెరిగింది. రీకౌంటింగ్, రీవ్యాలుయేషన్‌కు మే 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఇంటర్ ఆర్ఐఒ సునీత తెలిపారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 24 నుండి జూన్ 1వ తేదీ వరకూ నిర్వహిస్తారు. పరీక్ష ఫీజు చెల్లింపునకు మే 3వ తేదీ ఆఖరు.

విలేకర్లతో మాట్లాడుతున్న పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

మాయమాటల మోడీ

ప్రచారభేరి బహిరంగ సభలో నాయకులు 4 లో

వారి పాపాన్ని నాకు అంటగట్టే ప్రయత్నం

అభివృద్ధిపై చంద్రబాబు లెక్కలు చెప్పగలరా? : ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

అవినీతి చేసి ఓటమి పాలైన వాళ్ళు తనపై ఆరోపణలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అమరావతి పర్యటనలో చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే స్పందించారు. ఈ మేరకు గుంటూరులోని తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. 2014 నుంచి 2019 వరకు పెదకూరపాడులో రూ.1100 కోట్లతో అభివృద్ధి చేసినట్లు చంద్రబాబు చెప్పారని, అయితే టిడిపి హయాంలో అచ్చంపేట మాదిపాడు మినహా ఒక రోడ్డు కూడా వేయలేదని అన్నారు. తాను నాలుగేళ్లలో రూ. ▶ 2లో

ఏసీబీకి పట్టుబడ్డ తహాశీల్దార్

- రూ.లక్షకుపైగా అనధికార నగదు, పత్రాలు స్వాధీనం
- సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్నప్పుడూ పట్టుబడిన కరుణకుమార్

ప్రజాశక్తి - మేడికొండూరు

తహాశీల్దార్ కరుణకుమార్ కారులో ఏసీబీ అధికారులు బుధవారం తనిఖీలు చేపట్టారు. అనధికారికంగా కలిగి ఉన్న రూ.లక్ష 4,700 నగదుతోపాటు పలు రికార్డులు, ధ్రువపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. తహహశీల్దార్‌ను అదుపులోకి తీసుకుని ▶ 2లో

తహాశీల్దార్ కార్యాలయంలో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు, సర్కిల్లో తహాశీల్దార్

వరికపూడిశెలకు పచ్చజెండా

- ఎట్టకేలకు కేంద్రం అనుమతి
- పనులు ప్రారంభంపై పల్నాడు జిల్లా వాసుల ఎదురుచూపులు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

పల్నాడు ప్రాంతంలో కీలకమైన వరికపూడిశెల ప్రాజెక్టుకు కేంద్ర అటవీశాఖ ఎట్టకేలకు అనుమతిచ్చింది. టైగర్ ప్రాజెక్టు కింద కేవలం 48 ఎకరాలను ప్రత్యామ్నాయంగా కేటాయించాల్సి ఉంది. ఈ భూమిని ఇచ్చేందుకు రాష్ట్రప్రభుత్వం అంగీకారం తెలపడంతో కేంద్రం అనుమతి ఇచ్చినట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఈ పథకానికి ఇప్పటివరకు అనేకమార్లు శంకుస్థాపనలు జరిగాయి. తాజాగా కేంద్రం అనుమతి తెలపడంతో త్వరలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డితో మరోసారి శంకుస్థాపన చేయించేందుకు ప్రజా ప్రతినిధులు సన్నాహాలు చేస్తున్నారు.

70 ఏళ్లుగా ఈ ప్రాజెక్టు నిర్మాణం కలగా మారింది. ఈ ప్రాజెక్టు ద్వారా మాచర్ల, వినుకొండ నియోజకవర్గాల్లోని, వెల్దుర్తి, దుర్గి, బొల్లాపలి, ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలాల్లో మొత్తం 80 వేల ఎకరాలకు సాగునీరు, 90 గ్రామాలకు తాగునీరు అందుతుంది. ప్రాజెక్టు నిర్మాణంలో ముఖ్య భాగాలైన పంప్ హౌస్, ప్రెజర్‌మెయిన్, బ్రేక్ ప్రెజర్ ట్యాంక్, ఇతర నిర్మాణాలు చేపట్టడానికి భూమి అటవీ ప్రాంతంలో ఉంది. ఇది రాజీవ్ గాంధీ వన్యప్రాణుల అభయారణ్యం, నాగార్జున సాగర్, శ్రీశైలం పులుల అభయారణ్యంలో ప్రధాన ప్రాంతంగా ఉంది. మొత్తం 48 ఎకరాల అటవీ భూమిని ప్రాజెక్టు కోసం కోసం తీసుకోవాల్సి ఉంది. దీనికి పరిహారంగా రెవెన్యూ భూమిని ఇవ్వాల్సి ఉంది. నిర్మాణానికి అటవీ భూమి మార్పిడికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది.

వెల్దుర్తి మండలంలోని, గంగలకుంట సమీపంలో నల్లమడ అటవీ ప్రాంతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం జరగాల్సి ఉంది. గతంలో రెండుసార్లు బొల్లాపల్లి, దుర్గి, వెల్దుర్తి మండలాల్లో సాగునీటి సౌకర్యాలు సమకూర్చటానికి బ్లాక్ లెవలింగ్ సర్వే నిర్వహణకు సవివరమైన ప్రాజెక్ట్ నివేదిక (డిపిఆర్) రూపొందించారు. హైడ్రాలిక్ వివరాల రూపకల్పన, సిఎం అండ్ సిడి పనుల డిజైన్లు, మట్టి తవ్వకం, పని అంచనా, సవివరమైన ప్రాజెక్ట్ నివేదిక రూపకల్పనకు మొదటి దశ పని నిమిత్తం ప్రభుత్వం ఇచ్చిన అనుమతుల మేరకు గతేడాది సర్వే పనులు చేపట్టారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటి వరకు సిపిఎం అనేక పోరాటాలు చేసింది. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు శాసన మండలి, డిఆర్‌సి, జిల్లా పరిషత్ వంటి అనేక ముఖ్యమైన వేదికలపై ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఎంతో పట్టుబట్టారు. ప్రభుత్వంపై వత్తిడి పెంచి కేంద్రం అనుమతి కోసం ఆయన కూడా జిల్లాకు చెందిన మంత్రి అంబటి రాంబాబు వద్ద పలుమార్లు ▶ 2లో

తెనాలి డిఎస్‌పి కె.స్రవంతిరాయ్ బదిలీ

ప్రజాశక్తి-తెనాలి

తెనాలి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ డాక్టర్ కె.స్రవంతి రాయ్ బదిలీ అయ్యారు. ఏపి డిజిపి కె.వి రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 77 మంది డిఎస్‌పిలను బదిలీ చేస్తూ బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్రవంతిరాయ్ కూడా బదిలీ అయ్యారు. ఆమెను పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాల్సిందిగా ఉత్తర్వుల్లో పొందిపరిచారు.

మాట్లాడుతున్న డాక్టర్ రామచంద్రారెడ్డి

ఎన్నికల వరికపూడిశెల మాకొద్దు

కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-మాచర్ల

పల్నాడు ప్రజలకు ఎన్నికల వరికపూడిశెల వద్దని, నిజమైన వరికపూడిశెల అవసరమని కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టరు యరమల రామచంద్రారెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ వరికపూడిశెల ప్రాజెక్ట్ అంశంపై మాచర్ల, వినుకొండ ఎంఎల్‌ఎలు భిన్నమైన కథనాలు ప్రకటించినట్లు వివరించారు. ఇలాంటి భిన్నమైన ప్రకటనల మధ్య వరికపూడిశెల ప్రాజెక్ట్ ఎన్నికల హామీల జాబితాలో పడుతుందన్నారు. ఇలాంటి ప్రాజెక్ట్ ప్రకటనలు వద్దన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసే ప్రకటనే అవసరమన్నారు. ఇప్పటికి 3 సార్లు శంఖుస్థాపన చేసినట్లు వివరించారు. మరోసారి శంఖుస్థాపన చేస్తే 4వసారి అవుతుందన్నారు. ప్రాజెక్ట్‌లు నిర్మించాలని జగన్ ప్రభుత్వానికి సంకల్పం ఉంటే కేంద్ర ప్రభుత్వ అనుమతులతో పనిలేని వజ్రాలపాడు చెరువు, పట్లవీడు చెరువు, గుడిపాడు చెరువు, ఆత్మకూరు చెరువు తదితర పనులు ఎందుకు ఇప్పటి వరకు ఎందుకు చేయలేదని నిలదీశారు. పేటసన్నిగండ్ల ఎత్తిపోతల, గోలివాగు ఎత్తిపోతల పనులు ఏమయినట్లని రైతులు అడుగుతున్నట్లు ప్రశ్నించారు. సమావేశంలో జివి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వారి పాపాన్ని నాకు అంటగట్టే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

1377 కోట్లతో సంక్షేమ పథకాలు, రూ.655 కోట్లతో అభివృద్ధి పనులు చేశానని, వీటి లెక్కలు తాను చెబుతానని, చంద్రబాబు చెప్పిన వాటికి వారి వద్ద లెక్కలు చెప్పగలరా? అని ప్రశ్నించారు. టిడిపి హయాంలో ఇసుక తవ్వకాల వల్ల 28 మంది చనిపోగా ఆ పాపాన్ని తనకు అంటగట్టేందుకు చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని, ఇసుక తవ్వకాలపై ఎన్జీటీ రూ.100 కోట్లు ఫైన్ వేసింది టిడిపి హయాంలోనే అని చెప్పారు. ఇటీవల అమరావతి మండలంలో ఇద్దరు చనిపోవడానికి కారణం మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ చేయించిన తవ్వకాల వల్లేనన్నారు. పెదకూరపాడు నియోజవకర్గంలో అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు, అమరావతి - తుళ్లూరు రోడ్డు తామే వేస్తున్నామని చెప్పారు. ఇవన్నీ గతంలో ఎందుకు చేయలేదన్నారు. పెదమద్దూరు బ్రిడ్జి నిర్మాణ పనులు కనిపించలేదా అని ప్రశ్నించారు. కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరలో చేపట్టబోతున్నామన్నారు. చంద్రబాబుకు వయసుతో పాటు ఛాదస్తం పెరిగిందని, తన పేరును కూడా అవమాన పరిచేవిధంగా మాట్లాడారని మండిపడ్డారు. చినపిచ్చయ్య అందించిన అబద్ధపు వివరాలతో పెదపిచ్చయ్య ఆరోపణలు చేశారని ఎద్దేవ చేశారు. చంద్రబాబు అమరావతి పర్యటన పెద్ద ఫెయిల్ అని.. జనం రాకపోవడంతో ఫ్రస్టేషన్‌లో విజ్ఞత మర్చిపోయి మాట్లాడారన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని మళ్లీ చెబుతున్నారని.. గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని ఉద్యోగాలిచ్చారని ప్రశ్నించారు. జగనన్న పాలనలో ఆదాయం లేదంటున్న చంద్రబాబుకు.. జీడీపీ, జీఎస్టీల్లో రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉన్న సంగతి తెలియదా అని ప్రశ్నించారు. గతంలో విజన్ 2020 అని ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ఇప్పుడు విజన్ 2047 అనడంపై జనమే నవ్వుకుంటున్నారని ఎద్దేవ చేశారు.

వద్దని చెప్పినా!

- **అనుమతి లేకుండా మిర్చి గ్రేడింగ్**
- **నిలిపేయాలనే కార్యదర్శి ఆదేశాలు బేఖాతరు**

ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని జాతీయ రహదారి పక్కనే సెయింట్ ఆన్స్ పాఠశాల సమీపంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న మిర్చి గ్రేడింగ్ కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి శశికళ బుధవారం మరోసారి తనిఖీ చేశారు. ఈ కేంద్రం నుండి వస్తున్న కోరుతో కళ్లు మండుతున్నాయని, తీవ్రమైన దగ్గు, ఒళ్లు నొప్పులు వస్తున్నాయని పలువురు ఫిర్యాదులు చేశారు. సమీప పాఠశాల పిల్లలూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ కోరును భరించలేక సమీప పొలాల్లో పనులకు కూలీలూ రావడం లేదని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి పరిశీలించారు. అనుమతులేమీ లేకుండా గ్రేడింగ్ చేస్తున్నట్లు నిర్ధారణకు వచ్చి నిలిపివేతకు ఆదేశాలిచ్చారు. నిర్వాహకులను ఫోన్‌లో సంప్రదించగా వారు స్పందించకపోవడంతో గోడౌన్ యజమాని రమేష్‌తో మాట్లాడి గోదామును సీజ్ చేయబోతున్నట్లు చెప్పారు. దీనిపై ఆయన స్పందిస్తూ తాను వారిని గతంలోనే హెచ్చరించానని అన్నారు. ఇదిలా ఉండగా ఈ ప్రాంతాన్ని కార్యదర్శి వారం కిందటే పరిశీలించి గ్రేడింగ్ నిలిపివేతకు ఆదేశాలిచ్చినా నిర్వాహకులు కొనసాగిస్తుండడం, మరోసారి పరిశీలనకు వచ్చిన కార్యదర్శితో గ్రేడింగ్ సూపర్‌వైజర్లు వాగ్వాదానికి దిగడం గమనార్హం.

ఏసీబీకి పట్టుబడ్డ తహాశీల్దార్

(మొదటి పేజీ తరువాయి)

పలు అంశాలపై వివరాలు అడిగారు. కార్యాలయంలోని పలు విభాగాల కంప్యూటర్ డేటాలను తనిఖీ చేసి గత ఆరు నెలల్లో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి? ఎన్ని పెండింగ్‌లో పెట్టారు? ఎన్ని తిరస్కరించారు? అందుకు కారణాలు ఏమిటి? అనే అంశాలపైన విచారణ చేస్తున్నారు.

ప్రస్తుత తహాశీల్దార్ 2009లో ఇదే కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసుండగానూ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. గతేడాది కాలంలో మేడికొండూరు, వరగానికి గ్రామాలకు చెందిన విఆర్‌ఒలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడి సస్పెండ్ అయ్యారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖపై ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతవారంలో ఏసీబీ కార్యాలయానికి టోల్ ఫ్రీ నంబర్ ద్వారా అనేక ఫిర్యాదులు అందాయని, అందులో భాగంగానే తహాశీల్దార్‌పై బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా పెట్టామని ఏసీబి డీఎస్పీ టివివి ప్రతాప్‌కుమార్ తెలిపారు. తనిఖీలు మరిన్ని చేయాల్సి ఉందని, అవి పూర్తయ్యాక కేసు నమోదు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఎవరైనా లంచం అడిగితే ఏసీబీ కార్యాలయంలో సంప్రదించాలని, వివరాలకు 8332971038 ఫోన్ నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీల్లో ఏబీసీ ఇన్‌స్పెక్టర్లు రవిబాబు, అంజిబాబు, మన్మథరావు, సురేష్‌బాబు, ఎఎస్‌ఐ శ్రీనివాసమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

వరికపూడిశెలకు పచ్చజెండా

(మొదటి పేజీ తరువాయి)

వత్తిడి తెచ్చారు. వైసిపి అధికారంలోకి రాగానే రూ.1240 కోట్లతో పరిపాలన ఆమోదం ఇస్తూ జీవో ఇచ్చినా కేంద్రం అనుమతి లేదని ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాలు కృషితో అనుమతి వచ్చింది. ఇప్పటి వరకు కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అనుమతి కోసం ఎదురు చూస్తున్నట్టు ప్రకటించిన ప్రజాప్రతినిధులు, అధికారులు తాజా అనుమతితో ఎంత త్వరగా ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తారన్నది వేచి చూడాల్సిందే.

అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

ట్రాక్టర్ రూ.5 వేలకు అమ్ముతున్నారని ధ్వజమెత్తారు. విద్యాదీవెన, వసతి దీవెన బోగస్ అన్నారు. టిడిపి హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ 16 లక్షల మందికి ఇస్తే, ఇప్పుడు 10 లక్షల మందికే ఇస్తున్నారని అన్నారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణలలో పిజీ చదివే వారి సంఖ్యపెరిగితే మన రాష్ట్రంలో తగ్గిందని చెప్పారు. పీజీ చెయ్యడానికి మన రాష్ట్రం నుంచి రెండు లక్షల మంది తెలంగాణకు వెళ్లారని తెలిపారు. విట్, ఎస్‌ఆర్‌ఎం, అమృత వంటి యూనివర్సిటీలను, మంగళగిరిలో ఎయిమ్స్ తీసుకువచ్చానని అన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కేంద్ర విద్యాసంస్థలు తీసుకువచ్చామన్నారు. జగన్ నొక్కేది ఉత్తుత్తి బటన్.. ట్యాంకర్ లో నీళ్లు ఉంటే ట్యాప్‌లో నీళ్లు వస్తాయి.. అప్పులు తెచ్చి సంక్షేమ కార్యక్రమాలు తేవడం గొప్పకాదు.. అని విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది సాగర్ నీరు ఈ ప్రాంతానికి ఇవ్వలేదని, తాను కట్టిన పట్టిసీమ వల్ల పంటలకు నీటి ఎద్దడి లేకుండా చేశానని అన్నారు. నీళ్లడిగిన రైతులపై నరసారావుపేటలో అక్రమ కేసులు పెట్టారని, టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత ఈ కేసులను ఎత్తేస్తామని చెప్పారు. టిడిపి అధికారంలోకి వచ్చి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యేదన్నారు. సత్తెనపల్లిలో స్థానికంగా రైల్ ఓవర్ బ్రిడ్జ్ అవసరం ఉందని, దాన్ని నిర్మించలేకపోయారని అన్నారు. పేరేచర్ల, సత్తెనపల్లి రోడ్డు అధ్వాన్నంగా ఉందని, ఆ రోడ్డు ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. సత్తెనపల్లి పట్టణంలో డ్రెయినేజ్ పనికి వెళ్లి యువకుడు చనిపోతే అతనికి వచ్చిన రూ.5 లక్షల ఆర్థిక సాయంలో మంత్రికి కమీషన్ ఇవ్వనందుకు చెక్కును అందించలేదని, పేదల ఇళ్ల స్థలాల్లో అంబటి మనుషులు రూ.10 కోట్లు కొట్టేశారని, కమీషన్ ఇవ్వలేదని ముగ్గు మిల్లులు మూసేశారని ఆరోపణలు గుప్పించారు. ఇదిలా ఉండగా సభకు టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వచ్చే నెలాఖరుకు మగ్గాల షెడ్డు అందుబాటులోకి ..

- **రాష్ట్రంలోనే తొలిగా 146 మందికి ఒకేచోట పని**
- **పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే**

ప్రజాశక్తి - మంగళగిరి : పట్టణంలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో రూ.3.20 కోట్లతో చేపట్టిన మగ్గాల షెడ్డు నిర్మాణాన్ని మే చివరి వారంలోగా పూర్తి చేసి చేనేత కార్మికులకు అప్పగిస్తామని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డితో కలసి పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలిసారిగా 146 మంది ఒకేచోట కూర్చొని మగ్గాలు ద్వారా చేనేత ఉత్పత్తులను తయారు చేయడం మంగళగిరిలో ప్రారంభమవుతుందని వీరు సొంత మగ్గాలతో పనులు చేపట్టడం వల్ల నేతన్న నేస్తం పథకం కింద ఒక్కొక్కరికి ఏడాదికి రూ.24 వేలు అందుతాయని అన్నారు. జాతీయ సమగ్ర చేనేత అభివృద్ధి ద్వారా రూ.1.20 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ.2 కోట్లు కలిపి షెడ్‌లను నిర్మించినట్లు తెలిపారు. ఎంఎస్‌ఎంఇ ద్వారా నూతన సాంకేతికతతో రూ.10 కోట్ల అంచనాతో కామన్ ఫెసిలిటీ సెంటర్‌ను త్వరలోనే ఏర్పాటు చేస్తామని, దీనివల్ల నేతన్నలకు మరింత ఆర్థిక లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంటిఎంసి కమిషనర్ శారదా, వీవర్స్ సర్వీస్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్ అనిల్ సాహు, జిల్లా చేనేత, జౌళి శాఖాధికారి వి.వనజ, అసిస్టెంట్ డైరెక్టర్ రియాజ్ సుల్తానా, ఫీల్డ్ ఆఫీసర్లు శ్రీధర్, రాఘవరావు, తహాశీల్దార్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా కూలీలతో చంద్రబాబు మాటామంతి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పల్నాడు జిల్లాలో అమరావతి నుంచి సత్తెనపల్లికి వెళు_న్న టిడిపి అధినేత చంద్రబాబునాయుడు బుధవారం దారి వెంట పొలాల్లో పనులు చేస్తున్న వ్యవసాయకార్మికులను పలకరించారు. ఈ సందర్భంగా మహిళా కూలీలు వారి సమస్యలు వివరించారు.

చంద్రబాబు : ఏమ్మా ఎంత కూలీ ఇస్తారు ?

మహిళలు : రూ. 350 సార్

చంద్రబాబు : మరి ఆ డబ్బులు సరిపోతున్నాయా?

మహిళలు : అసలు సరిపోవటం లేదు సార్ ...నిత్యావసర ధరలు, కరెంట్ బిల్లులు, గ్యాస్ ధరలు, ఆర్టీలు చార్జీలు, పిల్లల స్కూల్ ఫీజులు అన్నీ పెరిగాయి.

చంద్రబాబు : కరెంట్ బిల్లు నెలకు ఎంత వస్తోంది?

మహిళలు : ఇప్పుడు నెలకు రూ. 600 నుంచి రూ. 700 వస్తోంది, గతంలో కేవలం రూ. 200 నుంచి రూ. 250 వచ్చేది.

చంద్రబాబు : ఎన్నికలకు మందు జగన్ ఏమన్నాడు అమ్మఒడి ఇంట్లో అందరి పిల్లలకు ఇస్తాన్నాడా లేదా?

మహిళలు : కేవలం ఒక్కరికే ఇస్తున్నార్ సార్, మొదటి సంవత్సరం రూ. 15 వేలిచ్చారు, తర్వాత రూ. 14 వేలిచ్చారు ఈ సంవత్సరం ఎంత ఇస్తారో తెలియదు.

మహిళా కూలీలతో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

చంద్రబాబు: మళ్లీ ఆయనకే ఓటేస్తారా?

మహిళలు : లేదు సార్ .. మేమంతా మళ్లీ మీరే సీఎం కావాలని కోరుకుంటున్నాం. ఇక్కడున్నవాళ్లమంతా మీకే ఓటేస్తాం.

చంద్రబాబు - ప్రభుత్వం అంటే ప్రజలకు మంచి చేయాలి తప్ప ప్రజల రక్తం తాగకూడదు. టిడిపి హయాంలో ఒక్కసారి కూడా కరెంట్ చార్జీలు పెంచలేదు. జగన్ ఇప్పటికే 8 సార్లు పెంచారు. గ్యాస్ రేట్లు పెంచారు. నేను దీపం పథకం తెచ్చా. మరుగు దొడ్లు నిర్మించాం. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేశాం. కానీ జగన్ రెడ్డి నాలుగేళ్లలో చేసిందేమీ లేదు.

చంద్రబాబుకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్, పెదకూరపాడు

ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో బాగంగా రోడ్ షో బహిరంగ సభలో పాల్గొనేందుకు సత్తెనపల్లి వచ్చిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు టిడిపి నేతలు ఘన స్వాగతం పలికారు. పెదకూరపాడు పర్యటన ముగించుకుని సత్తెనపల్లి నియోజకవర్గం పెదమక్కెన చేరుకున్న చంద్రబాబు నాయుడుకు మాజీ ఎమ్మెల్యే వైవీ ఆంజనేయులు, టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు స్వాగతం పలికారు. గుడిపూడి నందిగామ మీదుగా సత్తెనపల్లికి చేరుకున్న చంద్రబాబ కు మాజీ ఎమ్మెల్యే టిడిపి నియోజకవర్గ నాయకులు వైవీ ఆంజనేయులు అమరావతి మేజర్ కాల్వ వద్ద గజమాలతో ఘన స్వాగతం పలికారు. అమరావతి మేజర్ కాల్వ వద్ద నుండి శరభయ్య హైస్కూల్ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వరకు రోడ్డుషో నిర్వహించారు. వైవీ ఆంజనేయులు ఆధ్వర్యంలో 20 ఎడ్ల బండ్లతో బారీ ప్రదర్శన నిర్వహించారు. మాజీమంత్రి పత్తిపాటి పుల్లారావు, గురజాల మాజీఎమ్మెల్యేయరపతినేని శ్రీనివాసరావులు పాల్గొన్నారు. పెదకూరపాడు అంబేద్కర్ సెంటర్‌లో మాజీ సిఎం చంద్రబాబునాయుడు ప్రసంగించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కలెక్టర్ శివశంకర్

ప్రజాశక్తి - మాచర్ల: సాగులో రైతులకు వచ్చే సందేహాల నివృత్తి, సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, సూచించారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి అధ్యక్షతన పట్టణంలోని పిన్నెల్లి లక్ష్మారెడ్డి కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఎమ్మెల్యే, కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు రాకుండా చూడాలని, రైతులకు సకాలంలో రుణాలిప్పించాలని చెప్పారు. డ్రోన్ల ద్వారా పురుగుమందులు పిచికారికి ప్రత్యేక శిక్షనిచ్చి అన్ని మండలాల్లో వ్యవసాయ సాంకేతికత అమలుకు చర్యలు తీసుకోవాలన్నారు.మున్సిపల్ చైర్మన్ బి.రఘు రామిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ టి.వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయశాఖాధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

రాజధానిని విచ్ఛిన్నం చేసేందుకు జగన్ కుట్ర

ప్రజాశక్తి -మంగళగిరి : అమరావతి రాజధాని విచ్ఛిన్నం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుట్ర చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు విమర్శించారు. బుధవారం మంగళగిరి సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు అమరావతి రాజధానిని అన్ని రకాలుగా విచ్ఛిన్నం చేసేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చే ఇళ్ల స్థలాలు, ఇళ్లు కట్టించినవి బాత్రూం అంత మాత్రమే ఉంటున్నాయని విమర్శించారు. గ్రామాల్లో కనీసం మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు స్థలాన్ని ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఐ డిమాండ్ చేస్తుందని అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో వచ్చే నెల 15వ తేదీ వరకు గ్రామాలలో, పట్టణాల్లో బీసీలు, ఎస్సీలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికి ప్రజల వద్దకు వెళతామని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, నియోజవర్గ సిపిఐ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, నియోజవర్గ సిపిఐ నాయకులు జాలాది జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మిర్చి నిల్వలు

	బ్యాగులు
మిర్చి దిగుమతి :	1,10,068
మిర్చి ఎగుమతి :	1,14,895
మిర్చి నిల్వ :	80,562

మిర్చి ధరలు

	రూపాయలలో
334	9000 - 22500
నెం.5	11500 - 20000
273	10000 - 19000
341	12000 - 22000
4884	15000 - 18500
సూపర్ -10	9300 - 21300
నాన్ ఎసి	
తేజ	9000 - 23000
బడిగి	12000 - 24000
దేవనూరుడీలక్స్	10000 - 21000
తాలుకాయలు	5500 - 13500

స్వచ్ఛగుంటూరు ప్రతి ఒక్కరి బాధ్యత

నగర కమిషనర్ కీర్తి చేకూరి

సమావేశ:లో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి చేకూరి

ప్రజాశక్తి-గుంటూరు

స్వచ్ఛ గుంటూరు సాధన ప్రతి ఒక్కరి భాధ్యతని, నిర్లక్ష్యంగా ఉండే అధికారులు, సచివాలయ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి హెచ్చరించారు. బుధవారం స్థానిక రెవెన్యూ కళ్యాణ మండపంలో ప్రజారోగ్య విభాగం, ఇంజినీరింగ్, శానిటేషన్ కార్యదర్శులతో నగరంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ, ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య పనులు పక్కాగా జరగాలని, కార్మికులు, శానిటేషన్ కార్యదర్శులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మరింత భాధ్యతగా విధులు నిర్వహిస్తే స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి మెరుగైన ర్యాంకు రావటం పెద్ద కష్టం కాదని అన్నారు. ఆస్తిపన్ను మ్యాపింగ్ రెండ్రోజుల్లో పూర్తి చేయాలని, ప్రతి షాప్ డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవాలని, వ్యర్ధాలను రోడ్లపై, కాల్వల్లో వేసే షాప్స్ సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రధాన రోడ్లను శుభ్రం చేయడానికి ప్రత్యేకంగా కార్మికులను కేటాయించాలన్నారు. 2023 స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరం మెరుగైన ర్యాంక్ సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. స్పందన అర్జీలు, ట్రేడ్ లైసెన్స్‌లు మంజూరు తదితర అంశాలపై సమీక్షించారు. సమావేశంలో తొలుత ఇటీవల మరణించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ దౌలాకి కమిషనర్, ఇతర అధికారులు నివాళులర్పించారు. సమావేశంలో ఎంహెచ్ఒ డాక్టర్‌భాను ప్రకాష్, ఎస్ఇ భాస్కర్, ఇఇ కొండారెడ్డి పాల్గొన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన నెహ్రూనికేతన్

ఎ. రూప్‌నంద్ శ్రీనాథ్, ఎ.హేమశ్రీ, డి.లోకేష్, బి.భవానిలక్ష్మి

ప్రజాశక్తి-తెనాలి

ఇంటర్ ఫలితాల్లో స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూ నికేతన్ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన ఫలితాల్లో కళాశాల్లో సీనియర్ ఎంపిపి విభాగంలో 1000 మార్కులకు 985 మార్కులు సాధించి ఎ.రూప్‌నంద్ శ్రీనాథ్ రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాడు. అలాగే ఎ.హేమశ్రీ 982, భి.భవానిలక్ష్మి 981, డి.లోకేష్ 980 మార్కులు సాధించారు. విద్యార్థులు సాధించిన ఫలితాలు పట్టణంతో పాటు నెహ్రూనికేతన్ విద్యాసంస్థలకూ గర్వకారణంగా ఉందని మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ దాసరి చెప్పారు. విద్యార్థులను, వారిని తీర్చిదిద్దిన అధ్యాపకులను ఆయన అభినందించారు.

కె.చందన ప్రియ, బి.యశ్వని, ఎస్‌కె.కరిష్మా, కె.రిషిత, ఎస్.అప్సర

ఇంటర్‌లో ఆపిల్ జేఈఈ, ఐఐటి అకాడమీ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మేడికొండూరు: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో మండలంలోని పేరేచర్ల ఆపిల్ ఐఐటి, జేఈఈ అకాడమీ విద్యార్థులు మండల స్థాయితోపాటు, జిల్లా స్థాయిలో మంచి మార్కులు సాధించి విజయ డంకా మోగించారని ప్రిన్సిపల్ అజయ్ కుమార్ తెలిపారు. కళాశాలకు చెందిన కే. చందన ప్రియ మొదటి స్థానంలో -465 మార్కులు, రెండో స్థానంలో బి. యశ్వని-463 మార్కులు, మూడో స్థానంలో ఎస్ కే. కరిష్మా -461, నాలుగవ స్థానంలో కే. రిషిత-459, ఐదవ స్థానంలో స్థానంలో ఎస్. అప్సర 458 నిలిచారు. వీరితో పాటు అకాడమీలో 25 శాతం మంది విద్యార్థులకు 450 మార్కులు పైగా వచ్చినట్లు తెలిపారు. ఆపిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇమ్మడి రవికుమార్ విద్యార్థులను అభినందించి సన్మానించారు.

సెబ్ కార్యాలయానికి స్థలం కేటాయించండి

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సెబ్ ఎస్సై సైమన్

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కార్యాలయ భవన నిర్మాణం కోసం ఈపూరులో స్థలం మంజూరు చేయాలని జిల్లా సెబ్ ఉన్నతాధికారులతో కలిసి పల్నాడు జిల్లా కలెక్టర్‌ను కోరామని సెబ్ ఎస్సై వీరవల్లి సైమన్ తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎస్సై సైమన్ బుధవారం తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్‌ను కలిసి ఈపూరు సెబ్ కార్యాలయానికి శాశ్వత భవనం లేక అద్దె భవనంలో కార్య కలాపాలు కొనసాగిస్తున్నామని, స్థల పరిశీలన చేసి స్థలం కేటాయిస్తే శాశ్వత భవన నిర్మాణం చేపడతామని కోరారు. అనంతరం వినతి పత్రాన్ని తహశీల్దార్ అందజేశారు. ఆయనతోపాటు గ్రామ సర్పంచ్ పల్లమీసాల చెంచయ్య ఉన్నారు.

పోలీసులు అదుపులో రంగురాళ్ల నిందితుడు?

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

పట్టణ పోలీసులు అదుపులో రంగురాళ్లు నిందితుడు ఉన్నట్లు సమాచారం తెలిసింది. మంగళవారం దాచేపల్లికి చెందిన ఓ వ్యక్తి పట్టణంలోని ఓ ట్రాన్స్‌పోర్టు వద్దకు వచ్చి పెద్ద ప్లాస్టిక్ డబ్బాలు తీసుకొని వచ్చి హైదరాబాద్ పంపించాలని ఆ ట్రాన్స్‌పోర్టు యజమాని కిరణ్‌కు తెలియజేశారు. కిరణ్ వెంటనే దానికి సంబంధించి కాగితాలు కావాలని అడగ్గా తీసుకొని వస్తానని సదరు వ్యక్తి వెళ్లగా ఎంత సమయానికి రాకపోవటంతో వెంటనే కిరణ్ ఆ డబ్బాలను ఓపెన్ చేయగా రంగురాళ్లు ఉండటంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలం వద్దకు చేరుకొని రంగురాళ్లకు సంబంధించిన వ్యక్తిని ట్రాన్స్‌పోర్టు కార్యాలయంకు పిలిపించి అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలియవచ్చింది.

యువతి అదృశ్యం

ప్రజాశక్తి-ఫిరంగిపురం : యువతి అదృశ్యమైన సంఘటన మండలంలోని వేమవరం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం వేమవరం గ్రామానికి చెందిన జెమ్మి వెంకయ్య కూమార్తె జెమ్మి శైలజ (17) ఇంటర్మీడియట్ వరకు చదువుకుని ప్రస్తుతం ఇంటి వద్దే ఉంటుంది. 26.04.2023వ తేదీన జెమ్మి వెంకయ్య పనికి వెళ్ళగా, ఇంటి వద్ద తన భార్య, కుమార్తె ఉన్నారు. ఉదయం 8.30 గంటల నుండి కుమార్తె శైలజ కనిపించకుండా ఎటో వెళ్లిపోయింది. బంధువుల ఇల్లు వెతికినా ఆచూకీ తెలియలేదని, శైలజ సుమారు 5 అడుగుల ఎత్తు ఉంటుందని, ఇంటిలో నుండి వెళ్లేటప్పుడు బ్లాక్ కలర్ టాప్, వైట్ కలర్ లెగ్గింగ్ వేసుకొని వెళ్లినట్లు, తన తండ్రి బుధవారం ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె గురించి ఆచూకీ తెలిసినవారు ఫిరంగిపురం పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు.

విద్యార్థులతో డైరెక్టర్ వీరనారాయణరావు, అధ్యాపకులు

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన వివేక విద్యార్థులు

ప్రజాశక్తి-తెనాలి : ఇంటర్ ఫలితాల్లో వివేక జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో సత్తా చాటారుని విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ రావిపాటి వీరనారాయణరావు తెలిపారు. బుధవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ సీనియర్ ఎంపిసి విభాగంలో ఎస్.భావనాలక్ష్మిదేవి, ఎస్.నందినీ దుర్గ 1000 మార్కులకు 986 సాధించారన్నారు. అలాగే మట్టుపల్లి దేవిశ్రావణి, ఐ.తారక వెంకట్ 985, ఆలమూరి యామిని, ఎస్‌కె ఫర్జానా 984, ఎం.జాహ్నవి, తోట హేమంతి 983 మార్కులు సాధించగా, బైపిసి విభాగంలో షేక్ షబ్నమ్ 985 మార్కులు సాధించారని తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో 470 మార్కులకు రెడ్రౌతు చంద్రికాంజలి, కె.అనుదీప్తి 464 మార్కులు, ఎస్.శరణ్య సిహెచ్ స్నేహ 463, వహీనా నస్రీన్ 462 మార్కులతో సత్తా చాటారన్నారు. విద్యార్థులను, అధ్యాపకులను డాక్టర్ వీరనారాయణరావు అభినందించారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు :: నరసరావుపేట.
ఐపి. నెం. 19/2022

బిట్వీన్:-
చల్లా మల్లికార్జునరావు. ...పిటిషనర్.
మరియు
సౌరబ్ కుమార్ నిగమ్ మరియు ఇతరులు...
...రెస్పాండెంట్స్

To,
1) యర్రంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి (R3) S/o సుబ్బారెడ్డి, నిమ్మతోట, నరసరావుపేట పట్టణం, మరియు మండలం, పల్నాడు జిల్లా.
2) చల్లా శివకృష్ణ (R4) S/o వెంకటేశ్వర్లు, రెడ్డిపాలెం గ్రామం, రొంపిచర్ల మండలం, పల్నాడు జిల్లా.

పై నెంబర్ గల పిటిషన్ లో ప్రతివాదుల నెం. 3 మరియు 4 అయిన మీకు అనేక మార్లు నోటీసులు పంపిననూ తీసుకోనందున శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా మీకు తెలియపరచమని ఆర్డర్ వేసి యున్నందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియపరచడమైనది. పై నెంబర్ గల పిటిషన్ లో మీ హాజరు కొరకు ది. 2-05-2023 న వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు ఉదయం 10:30 గం.ని. లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. అట్లు కానీ యెడల మీ పరోక్షంగా పై పిటిషన్ ను తీర్మానించబడును.

వాయిదా తేది : 02-05-2023
నరసరావుపేట.

గంటా వెంకట శివ, అడ్వకేట్,
సత్తెనపల్లి, పల్నాడు జిల్లా.
సెల్: 9849055445.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన దామర్ల పుల్లారావు, తండ్రి శివ కోటేశ్వరరావు, వయస్సు 42 సం॥లు, అడ్రస్సు : డోర్ నెం.8-19-1/325, 1వ లైను, అంబేద్కర్‌నగర్, గుంటూరు సిటీ, ప్రస్తుతం చిగురుపాటి ఎలైట్ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం. 401రు, వికాస్‌నగర్, 5వ లైను చివర, గుంటూరు గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయడమైనది.

మా క్లయింట్‌నకు రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసర్, రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసు, హైదరాబాద్ వారు, పాస్‌పోర్టు నెం.H9021150 జారీ చేసియున్నారు. సదరు పాస్‌పోర్టును కలిగివున్న చేతిసంచితో మా క్లయింట్ అయిన సదరు దామర్ల పుల్లారావు గారు, గుంటూరు నగరానికి చెందిన బెస్ట్‌ప్రైస్ వద్ద నుండి బస్టాండ్‌నకు ది. 19-04-2023 సాయంత్రం 4 గం.ల సమయంలో సర్వీసు ఆటోలో వచ్చుచూ గుంటూరు బస్టాండ్ వద్ద దిగి చూసుకొనగా సదరు పాస్‌పోర్టు నెం.H9021150 రు కలిగిన చేతిసంచిని దారిలో కోల్పోయినట్లుగా తెలుసుకున్నాడు. సదరు పాస్‌పోర్టు కొరకు మా క్లయింటు ఇప్పటివరకు అనేక మందిని వాకబు చేసియున్నాడు. అయినను సదరు పాస్‌పోర్టు లభ్యం కాలేదు. సదరు పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సులో కానీ, ఫోన్ నెంబర్లకు గానీ, ఫోన్‌చేసి తీసుకొని వచ్చి ఇచ్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును. అట్లుగాక దుర్వినియోగం చేసిన యెడల వారిపై మా క్లయింట్ సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనగలడని యావన్మందికి తెలియజేయడమైనది.

గణేష్ బోలె,
రామాంజనేయులు గడ్డం,
శామ్యూలు పల్లెపాగా
న్యాయవాదులు,
7/3 లైన్, ఎ.టి. అగ్రహారం, అడపా పూర్ణం కాలనీ,
గుంటూరు- 522004.
ఫోన్ : 7075582843, 98484 54804

నిరసన తెలుపుతున్న కార్మికులు, మాట్లాడుతున్న సిలార్ మసూద్

బదిలీ కార్మికులను ఆప్కాస్‌లో కొనసాగించండి : సిఐటియు

ప్రజాశక్తి-నరసరావుపేట

బదిలీ కార్మికులకు ఆప్కాస్ ద్వారా వేతనాలు చెల్లించి కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విభాగం కార్మికులతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, బదిలీ కార్మికుల వ్యవహారంలో దళారుల దోపిడీ అరికట్టాలని, బదిలీ వర్కర్లను కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులు గా నియమించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ అధ్యక్షుడు సిలార్ మసూద్ మాట్లాడుతూ బదిలీ కార్మికులకు కూడా కాంట్రాక్టర్ సోర్సింగ్ ఉద్యోగులకు మాదిరి రూ 21 వేతనాలు ఇవ్వాలని, ఆప్కాస్ నుంచి కార్మికులను తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఒకసారి ఆప్కాస్ లో నమోదైన తర్వాత తొలగించడానికి వీల్లేదని, కనీసం 3 నెలల పాటు విధులకు హాజరు కాకపోతే తొలగించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అప్కాస్ నుండి కార్మికులను తొలగించడంలో మున్సిపల్ కమిషనర్ పాత్ర ఉండి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి బదిలీ కార్మికులు పని చేశారని బదిలీ కార్మికుల సేవలను ప్రభుత్వం గుర్తించి కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విభాగంలో అవకాశం కల్పించాలని కోరారు. .బదిలీ కార్మికులకు కూడా సబ్బు, చెప్పులు, కొబ్బరి, నూనె ఇతర పరికరాలు ఇవ్వాలన్నారు. 6 నెలల క్రితం నరసరావుపేట మున్సిపాలిటీలో కలిసిన రెవెన్యూ ప్రాంతాలకు సంబంధించి కొత్తగా తీసుకున్న వర్కర్లకు రూ .12 వేలు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని, ఆఫీస్ ఖర్చులు కింద వెయ్యి రూపాయలు కటింగ్ చేస్తున్నారని అన్నారు. అనంతరం ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు. కార్మికుల అరకొర వేతనాల నుండి నగదు మినహాయింపు లు ఆపకపోతే కార్మికుల సంక్షేమం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మల్లయ్య, సాల్మన్, మస్తాన్, బదిలీ కార్మికులు పాల్గొన్నారు.

సాతులూరి రాయప్పకు సిఐటియు నివాళి

ప్రజాశక్తి - చిలకలూరిపేట.

సాతులూరి రాయప్ప మృతికి సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు బుధవారం నివాళులర్పించారు. స్థానిక తూర్పు మాలపల్లిలోని నివాసంలో రాయప్ప మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతికి సంతాపం తెలిపి, వారి కుటుం బ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వెంక టేశ్వర్లు మాట్లాడుతూ సామిల్లో వర్కర్ గా పని చేస్తు, సామిల్ వర్కర్స్ యూనియన్‌లో కూడా రాయప్ప పని చేసేవారని, అనేక కార్యక్రమాల్లో పాల్గొని ఉద్యమాల్లో ముందుండేవారని అన్నారు. నివాళులర్పించిన వారిలో సాతులూరి బాబు, ఎం. విల్సన్, ప్రభాకర్ రావు, టి. ప్రతాపరెడ్డి, రాజేష్, సువార్తమ్మ ఉన్నారు.

మాయమాటల మోడీ

పిడుగురాళ్లలో ప్రచారభేరి బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి- పిడుగురాళ్ల

జీరో అకౌంట్ పేరు చెప్పి ప్రతి ఒక్కరికి రూ. 15 లక్షల రూపాయలు వేస్తానని నాడు నరేంద్రమోడీ మాయ మాటలు చెప్పారని, పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగి ఆ నీళ్లను నెత్తిన చల్లుకున్న ప్రధాని, గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిని ఇప్పటి వరకు కూడా రెగ్యులర్ చేయ లేదని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు విమర్శించారు.బుధవారం స్థానిక ఐలాండ్ సెంటర్‌లో ప్రచార భేరి బహిరంగ సభను నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి మారుతిప్రసాద్, ఏపూరి గోపాలరావు, సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్‌లు హాజరయ్యారు. సభకు సిపిఎం పట్టణ అధ్యక్షులు తెలగపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ ప్రజాప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వాన్ని నిల దీస్తున్న ఏకైక పార్టీ కమ్యూ నిస్టు పార్టీ అని అన్నారు. రెండేళ్లుగా గ్రీన్ అంబాసిడర్లకు రూ. 6 వేల వేతనం ఇవ్వని ప్రధాని, రూ.1800 విలువ చేసే మంచినీటిని తాగుతున్నారని అన్నారు. బిజెపి అధికారంలోకి రాక ముందు పార్టీ అకౌంట్‌లో మూడు కోట్ల రూపాయలు కూడా లేవని, నేడు త్రిపుర ఎన్నికల్లో మూడు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని విమర్శించారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ కులాలు, మతాల గొడవలు పెట్టడం, ప్రజలను రెచ్చగొట్టడం ద్వారా అధికారంలోకి వస్తున్నారని అన్నారు. ముస్లిం రిజర్వేషన్లను తెలంగాణలో ఎత్తి వేస్తామని చెప్పడం వచ్చే ఎన్నికల్లో గెలు పొందేందుకు వేసిన ఎత్తుగడలో భాగంగానే అమిత్‌షా ఇలా వ్యాఖ్యానించారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టయన్లు అందరూ భారత దేశంలో భాగమేనని, దేశం ఒక వ్యక్తికో, ఒక మతానికో సంబంధించినది కాదని అన్నారు. రాష్ట్రంలో విశాఖ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు గాను నాడు 32 మంది బలిదానం చేశారని, నేడు కేంద్ర ప్రభుత్వం కారుచౌకగా ఈ పరిశ్రమను అమ్మేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ వారి వారి హక్కులను తెలుసుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిం చాలని తెలిపారు. రాష్ట్ర ప్రయో జనాల కోసం నరేంద్ర మోడిపై ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఒత్తిడి చేయ లేకపోతున్నారని విమర్శించారు. సిపిఐ పల్నాడు జిల్లా ఏరియా కార్యదర్శి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ నరేంద్రమోడి అధికారం కోసం దేశానికి రక్షణగా ఉండే సైనికులను సైతం చం పేందుకు వెనుకాడబోరని తెలిపారు. రాష్ట్ర ప్రయో జనాలను కాపాడాలన్న, రాష్ట్ర హక్కులను సాధించుకోవా లన్న ఎర్ర జెండా నేతృత్వంలో ప్రజానీకం ఏక మవ్వాలన్నారు. సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రత్యేక హోదా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సిపిఎం పట్టణ నాయకులు లేళ్ల లక్ష్మీ ప్రసాద్, సిపిఐ నాయకులు పి. సుజాత, సిపిఎం పట్టణ నాయకులు బి.వెంక టేశ్వర్లు, ఆళ్లకుంట శ్రీను, పిడుగురాళ్ల పట్టణ సీపీఐ సెక్రటరీ జె.కృష్ణానాయక్, సిపిఐ రెంట చింతల సెక్రటరీ శ్రీనివాస్‌రెడ్డిలు హాజరయ్యారు.

బహిరంగసభలో మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు

గద్దె దింపే వరకూ పోరాటం

నరసరావుపేటలో, సత్తెనపల్లి, అచ్చంపేట మండలాల్లో సిపిఎం, సిపిఐ ప్రచారభేరి

ప్రజాశక్తి-నరసరావుపేట

ప్రజలపై మోయలేని భారాలు మోపుతూ కార్పోరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ, వారికి రాయితీలు కల్పిస్తున్న మోడీ ని గద్దె దిం పే వరకు వామపక్షాల ఆధ్వ ర్యంలో పోరాటం కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జి.మల్లీశ్వరి అన్నారు. 'మోడీ హఠావో దేశ్ కి బచావో' అనే నినాదంతో ప్రచారభేరి కార్యక్రమం బుధవారం పట్టణంలోని ఏనుగుల బజార్ నుండి కొన సాగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి ప్రజలలో చైతన్యం నింపడమే లక్ష్యంగా వామపక్షాలు పని చేస్తున్నాయన్నారు. మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తూ సామాన్య మధ్య తరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపి పేదలు బతికి బట్ట కట్టే పరిస్థితి లేకుండా చేశారని మండిపడ్డారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాం బాబు మాట్లాడుతూ కార్పొరేట్లకు దేశ సం పదను మోడీ ప్రభుత్వాన్ని ఇంటికి సాగ నంపాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి షేక్. సిలార్ మసూద్, నాయకులు హుస్సేన్, రబ్బానీ, సుభాష్ చంద్ర బోస్, మస్తాన్ వలి, శ్రీను, సిపిఐ కార్యదర్శి వైదన వెంకట్, సిపిఐ నాయకులు గుండాల హర్ష పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

దేశాన్ని దోచుకుంటున్న మోడీ

ప్రజాశక్తి-రాజుపాలెం

దేశాన్ని దోచుకుంటున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అన్ని వర్గాల ప్రజలు , పార్టీలు ఏకం కావాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని రాజుపాలెంలో నిర్వహించారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి, ఎస్.ఆంజనేయ నాయక్‌లు మాట్లాడుతూ కుల,మతాల మధ్య చిచ్చు పెట్టి ప్రజలను బిజెపి మోసం చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం. పిచ్చి రెడ్డి, శివపార్వతి, గణేశుని శ్రీనివాసరావు, బుచ్చయ్య, ఎం.శ్రీను పాల్గొన్నారు.

28న బహిరంగ సభ.. జయప్రదం చేయండి

ప్రజాశక్తి- సత్తెనపల్లి రూరల్

ఈ నెల 28న సత్తెనపల్లిలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం సత్తెనపల్లి మం డల కార్యదర్శి పెం డ్యాల మహేష్ విజ్ఞప్తి చేశారు. మం డలం లోని వివిధ గ్రామాల్లో ప్రచార భేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా పెండ్యాల మహేష్ మాట్లాడుతూ. బిజెపి ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొడు తూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కుందాం, ప్రజా స్వామ్యాన్ని రక్షించు కుందాం, రైతాంగాన్ని రక్షించు కుందాము అని అన్నారు. ఈ నెల 28న సాయంత్రం ఐదు గంటలకు సత్తెన పల్లి తాలూకా సెంటర్‌లో జరిగే బహిరంగ సభ ను బహిరంగ సభను జయప్రదం చేయా లని కోరారు.

సిపిఎం రాష్ట్ర నాయ కులు మాజీ రాజ్యసభ సభ్యు లు పి.మధు సిపిఐ రాష్ట్ర సహాయ కార్య దర్శి ముప్పాళ్ళ నాగేశ్వర రావు, సిపిఎం పల్నాడు జిల్లా కార్య దర్శి గుంటూరు విజయకుమార్ ,సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వర ప్రసాద్ పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వంకాయలపాటి శివ నాగరాణి మక్కపేట నర సింహారావు బొల్లెపల్లి రామారావు బగ్గీ వెంకట నారాయణ చలువాది లక్ష్మీ నారాయణ అమూల్య రాజకుమార్ పాల్గొన్నారు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు గుంటూరు మల్లీశ్వరి

రాజుపాలెంలో ..

మతోన్మాద బిజెపిని సాగనంపండి

ప్రజాశక్తి-అచ్చంపేట

మతోన్మాద బిజెపిని సాగనంపాలని పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు పొన్నా కోటేశ్వరరావు అన్నారు. అచ్చంపేటలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారి భేరి నిర్వహించారు కోటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ం ప్రజా వ్యతిరేక విధానాలను అవలం బిస్తోందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను బిజెపి మోసం చేసిందని అన్నారు. వామపక్షాల ఆధ్వర్యంలో జరిగే యాత్రలో ప్రజలు భాగస్వాములు కావా లని పిలుపు నిచ్చారు. మండల సిపిఐ కార్యదర్శి ఎ. మధుబాబు, ఎస్. ఏడు కొం డలు, నరసింహారావు, జయన్న , నాగే శ్వరరావు, బాజీ ప్రసాద్‌లు కరపత్రాలు పంపిణీ చేశారు.

సత్తెపపల్లి మండలంలో ..

సస్పెన్షన్లు ఆపి విద్యారంగంపై చర్చించండి..

కొనసాగిన ఫ్యాప్టో ఆందోళన

ప్రజాశక్తి-గుంటూరు

ఏడాది పొడవునా బోధనేతర పనులతో విద్యారంగాన్ని నిర్వీర్యం చేసి, చివరకు ఉపాధ్యాయులను సస్పెన్షన్లు చేయటం సరైంది కాదని గుంటూరు జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ ఎం.కళాధర్ అన్నారు. ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్లు నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా రెండోరోజైన బుధవారం స్థానిక నగరంపాలెంలోని టెన్త్ స్పాట్ కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన నిర్వహించారు. కళాధర్ మాట్లాడుతూ పర్యవేక్షణ పేరుతో పాఠశాలలను తనిఖీలు చేస్తూ ఇదిలేదు.. అదిలేదు.. అనే వంకతో ఉపాధ్యాయుల్ని సెస్పెండ్ చేయటం కక్షసాధింపు చర్యన్నారు. ఉపాధ్యాయుల్ని వేధించటం ద్వారా విద్యాభివృద్ధి జరగదని, సస్పెన్షన్లు ఆపకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఫ్యాప్టో నాయకులు బసవలింగారావు, కో-ఛైర్మన్ జి.మోహన్‌రావు,

స్పాట్ కేంద్రంలో నిరసన తెలియజేస్తున్న ఉపాధ్యాయులు

కార్యదర్శులు వేళంగిణిరాజు, బి.ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఉన్నతాధికారులు వారి విధులు మాని, ఉపాధ్యాయుల్ని లక్ష్యంగా చేసుకొని దాడులకు దిగుతున్నారని విమర్శించారు. ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఉపాధ్యాయుల్ని బలిపశువుల్ని చేస్తోందని అన్నారు. నిరసనలో ఫ్యాప్టో నాయకులు మేకల సుబ్బారావు, ఖాలిద్, శివపార్వతి, శివన్నారాయణ, నరసింహారావు, జి.వెంకటేశ్వర్లు, నాగలక్ష్మి ప్రసంగించారు.

ప్రత్తిపాడు బస్టాండ్ సెంటర్‌లో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజలకు భారాలు - కార్పొరేట్లకు వరాలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచారభేరీ నిర్వహిస్తున్నామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు తెలిపారు. బుధవారం ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల్లో ప్రచారభేరీ నిర్వహించారు. ప్రత్తిపాడులో శాఖ కార్యదర్శి కె ఆదినారాయణ అధ్యక్షతన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాశం రామారావు మాట్లాడుతు లౌకిక భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి ప్రతిఒక్కరూ కంకణబద్దులు కావాలని పిలుపిచ్చారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగానికి బదులు మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయడానికి బిజెపి ప్రయత్నిస్తుందన్నారు. దేశం కోసం దేశభక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. దేశంలో విభిన్న మతాలు, జాతులు, 3200 ఉపజాతులను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగం రాసిన అంబేద్కర్‌ను కాదని, బిజెపి మనువాదాన్ని తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యంగ పరిరక్షణకు కులమతాలకతీతంగా అందరూ కలిసి రావాల్సిన అవసరముందని చెప్పారు. ఒకే దేశం ఒకే పన్ను అంటున్న బిజెపి ప్రభుత్వం ఒకే కులం అని ఎందుకు అనడంలేదని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం జరిగినా వైసిపి ప్రభుత్వం మౌనం వీడటంలేదన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అటకెక్కించారని దుయ్యబట్టారు. రాష్ట్రానికి ఆయువుపటుట్లఅంటి విశాఖ ఉక్కును కార్పొరేట్ రాబందులకు కట్టబెట్టడానికి మోడి చేస్తున్న కుట్రను వ్యతిరేకించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారభేరీ, సభలను ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, బి లక్ష్మణరావు, బొమ్మగంటి రామారావు, డి రమేష్‌బాబు , డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొల్లిపర : కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ సిపిఎం తలపెట్టిన ప్రచార భేరి లో భాగంగా బుధవారం ఆయా పార్టీల నాయకులు మండలం లోని కొల్లిపర దావులూరు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ భావన్నారాయణ మాట్లాడుతూ ఏటా రెండు కోట్ల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఏ ఒక్క వాగ్దానాన్ని ఈ తొమ్మిది సంవత్సరాల్లో అమలు చేయలేదని విమర్శించారు. దేశ ప్రజల సంక్షేమం బిజెపి ప్రభుత్వానికి పట్టదని, ధనవంతుల ప్రయోజనాలే ముఖ్యమని విమర్శించారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ నాయకులు ములక శివసాంబి రెడ్డి, కోటా చంద్రశేఖర్ ఎన్ రాజ్యలక్ష్మి బత్తుల సుబ్బారావు రవిచంద్ర సురేష్ పాల్గొన్నారు.

కొల్లిపరలో సిపిఎం ప్రచారం భేరీ

నివాళులర్పిస్తున్న పి.మధు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

నివాళులర్పిస్తున్న వి.కృష్ణయ్య, సిహెచ్ బాబురావు తదితరులు

నివాళులర్పిస్తున్న డి.రమాదేవి, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య తదితరులు

మహిళా సంఘం నాయకులు మొసలి శివమ్మ కన్నుమూత

పలువురు నివాళి - అశ్రునయనాలతో అంతిమయాత్ర

శివమ్మ (ఫైల్)

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం సిపిఎం సీనియర్ నాయకులు మొసలి పకీరయ్య సతీమణి మంగళగిరి మండల సిపిఎం కార్యదర్శి మొసలి జ్యోతి బాసు తల్లి ఆత్మకూరు గ్రామ మహిళా సంఘం నాయకులు మొసలి శివమ్మ (72) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం కన్నుమూశారు. ఆమె మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. శివమ్మ భౌతికకాయం పై సీపీఎం, ఐద్వా జెండాలను కప్పి నివాళులర్పించారు. శివమ్మకు నలుగురు కుమారులు. ఒక కుమారుడు జ్యోతిబసు సిపిఎం మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తుండగా మిగిలిన కుమారులు సిపిఎం అభిమానులుగా ఉన్నారు. ఐద్వా నాయకురాలిగా పనిచేసిన శివమ్మ సిపిఎం తరపున ఎంపిటిసిగా ఎన్నికల్లో పోటీ చేశారు. శివమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం నేత పి మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్ బాబురావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వి కృష్ణయ్య, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ, ఎం రవి, ఈమని అప్పారావు, కె నళినికాంత్, ఎస్ఎస్ చంగయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు జెవి రాఘవులు, జొన్నా శివశంకర్, కాట్రగడ్డ శివరామకృష్ణయ్య, డి వెంకటరెడ్డి, బి వెంకటేశ్వర్లు, జెట్టి బాలరాజు, వి సాంబశివరావు, బి కోటేశ్వరి, డి శ్రీనివాసకుమారి, పి బాలకృష్ణ, ఎన్ శివాజి, మున్నంగి చలపతిరావు, వల్లభా పురం వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లాకార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, విశ్వశాంతి విద్యాసంస్థల డైరెక్టర్ కృష్ణా మాష్టారు, వైసిపి నాయకులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు మహిళా సంఘం, సిపిఎం ప్రజా సంఘాల కార్యక్రమా లను జయప్రదం చేయడానికి కార్యకర్తలను సమీకరించడంలో మొసలి శివమ్మ శైలి ప్రత్యేకమైనదని తెలిపారు. ఆత్మకూరు పరిసర ప్రాంతాల్లో జరిగిన భూ పోరాటాలలో, వివిధ ఆందోళనలలో వారి కుటుంబం నిర్బంధాలు గురికావాల్సి వచ్చినప్పుడు కుంగిపోకుండా మానసికంగా ధైర్యంగా ఉండటమే కాకుండా కుటుంబ సభ్యులకు కూడా భరోసాగా ఉండేవారన్నారు. ప్రజాసంఘాల సభలు, కార్యక్రమాలకు కుమారులతో పాటు కోడళ్ళను, మనవళ్లు, మనవరాలును కూడా తీసుకొని వెళ్లే సాంప్రదాయం కొనసాగిస్తూ వచ్చారని తెలిపారు. మహిళా సంఘం అభివృద్ధికి కృషి చేశారని, గ్రామ రాజకీయాల్లో వచ్చిన వత్తిళ్లకు కుంగిపోకుండా పార్టీవైపు కుటుంబం నిలబడి ఉండటానికి శివమ్మ కృషి చేయడమే కాకుండా కడ వరకు నిబద్ధతతో కొనసాగారన్నారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సంతాపం

మంగళగిరి మండల సిపిఎం సీనియర్ నాయకులు మొసలి పకీరయ్య సతీమణి, సిపిఎం మంగళగిరి మండల కార్యదర్శి మొసలి జ్యోతిబాసు తల్లి , ఐద్వా నాయకులు మొసలి శివమ్మ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో ప్రగాఢమైన సంతాపాన్ని తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, స్నేహితులకు శ్రేయోభి లాషులకు ప్రగాఢమైన సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తున్న పాశం రామారావు, ఎం.రవి, జొన్నా శివశంకర్ తదితరులు

నివాళులర్పిస్తున్న ఈమని అప్పారావు, కోటేశ్వరి తదితరులు

కన్నీటి వీడ్కోలుతో అంతిమయాత్ర

మొసలి శివమ్మ అంతిమ యాత్ర బుధవారం సాయంత్రం ఆత్మకూరు గ్రామంలో ఆద్యంతం కన్నీటి పర్యంతంగా సాగింది. అంతిమ యాత్ర శివమ్మ ఇంటి వద్ద నుండి ఆఖరి మజిలీ వరకు సాగింది. కార్యక్రమంలో సీపీఎం నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంతాపం తెలిపారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ బి.వెంకటేశ్వరరావు

అనవసర సిజేరియన్లను నిరోధించాలి

ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శక సూత్రాలను అధ్యయనం చేసి పాటించాలి

ఐఎంఐ సదస్సులో డాక్టర్ బి.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రసవం విషయంలో వైద్యులందరూ ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శక సూత్రాలను పాటించాలని, అనవసర సిజేరియన్ ఆపరేషన్లను నిరోధించాలని కాటూరి వైద్య కళాశాల ప్రసూతి, స్త్రీల వ్యాధుల వైద్య విభాగాధిపతి డాక్టర్ బి.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం రాత్రి స్థానిక జీఎంఏ హాల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) గుంటూరు శాఖ 'ప్రసూతి వైద్యం, వంధత్వం, స్త్రీలలో ప్రత్యుత్పత్తి అవయవాల వ్యాధులు, అబ్డామినల్ పెయిన్' తదితర అంశాలపై పత్యేక కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఐఎంఎ గుంటూరు శాఖ ఉపాధ్యక్షులు డాక్టర్ టి.సేవ కుమార్ అధ్యక్షత వహించగా డాక్టర్ బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గర్భం ధరించినప్పటి నుండి గర్భవతులకు, వారి కుటుంబ సభ్యులకు ఎప్పటికప్పుడు ప్రసవ సంబంధ శాస్త్రీయ సమాచారాన్ని వారికి అర్థమయ్యేలా చెప్పాలని, కాంప్లికేషన్‌లను కూడా చెప్పాలని అన్నారు. ప్రగతి ఐవిఎఫ్ సెంటర్ వైద్య నిపుణులు డాక్టర్ కొల్లి అనిత మాట్లాడుతూ పిల్లల పుట్టకపోవడానికి లోపం ఎక్కడుందో తెలుసుకునేందుకు తొలుత మహిళకు, తర్వాత ఆమె భర్తకు తప్పనిసరిగా పరీక్షలు చేయాలని, తర్వాతే మందుల ద్వారా గర్భధారణ సాధ్యసాధ్యాలను నిర్ధారించుకోవాలని చెప్పారు. కృత్రిమ గర్భధారణ పద్ధతుల్లో ఆర్టిఫిషియల్ ఇన్సిమినేషన్, ఐయుఐ, ఐవిఎఫ్ వంటివి అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గుంటూరు మెడికల్ కాలేజీ ప్రసూతి, స్త్రీల వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ పి.జయంతి మాట్లాడుతూ స్త్రీలలో అండాశయ, గర్భాశయ సంబంధ వ్యాధులు నొప్పులకు కారణమవుతున్నాయన్నారు. మహిళలలో అబ్డామినల్ నొప్పి అనగానే తొలుత వారి వయసును బట్టి కారణాలను విశ్లేషించాలన్నారు. ఎక్టో పిక్ ప్రెగ్నెన్సీ, పేల్విక్ ఇన్ఫమెటరీ డిసీజెస్, ఒవే రియన్ సిస్ట్ టార్షన్, ఫైబ్రాయిడ్ తార్షన్ వంటివి అబ్డామినల్ పెయిన్‌కు కారణం అవుతాయని వివరించారు. నొప్పికి కారణాల గుర్తించి, అవసరమైన పూర్తి చికిత్స చేయవచ్చునన్నారు. ఐఎంఎ గుంటూరు శాఖ కార్యదర్శి డాక్టర్ వెలగా మహేష్ మాట్లాడుతూ స్త్రీల ప్రసూతి వ్యాధుల లక్షణాలు గుర్తించి నిర్ధారించడంలోనూ, స్త్రీల, ప్రసూతి వైద్య నిపుణులకు సకాలంలో రిఫర్ చేయడంలో వైద్యులందరూ కీలకపాత్ర పోషించాలన్నారు. కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు, ఐఎంఎ గుంటూరు శాఖ సభ్యులు పాల్గొన్నారు.

సిపిఎం అభిమాని కొండయ్య కన్నుమూత

నివాళులర్పిస్తున్న జొన్నా శివశంకర్, డి.వెంకటరెడ్డి, శ్రీనివాసకుమారి తదితరులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ : ఎంటిఎంసీ పరిధిలోని కుంచనపల్లి గ్రామానికి చెందిన సిపిఎం అభిమాని గోపాలం కొండయ్య (94) మంగళవారం రాత్రి అనారోగ్యంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో కన్ను మూశారు. కొండయ్య మృతి వార్త తెలుసుకున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు, సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకటరెడ్డి బుధవారం ఉదయం కొండయ్య నివాసములో ఆయన భౌతికాయానికి, పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, సిపిఎం నాయకులు దశరథరెడ్డి, సిపియం కుంచనపల్లి గ్రామ శాఖ కార్యదర్శి అమ్మిశెట్టి రంగారావు, నాయకులు అమ్మిశెట్టి రామారావు తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలలకు 'మిషన్ వాత్సల్య'తో చేయూత

ప్రజాశక్తి-నరసరావుపేట

అర్హులైన బాలలకు ప్రాయోజిక పథకం 'మిషన్ వాత్సల్య' ద్వారా ప్రతి నెలా రూ.4 వేలు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. బుధవారం గురజాల ఆర్డిఒ కార్యాలయంలో ఆర్డిఒ కె.అద్దయ్య అధ్యక్షతన 9 మండలాలకు చెందిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ పిడి బి .అరుణ, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, సిడిపిఒలు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, గురజాల, కారంపూడి, మాచర్ల, రెంటచింతల, దాచేపల్లి, మాచవరం, పిడు గురాళ్ల, వెల్దుర్తి, దుర్గి మండలాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జిల్లాలో బుధవారం వరకు మిషన్ వాత్సల్య దరఖాస్తులు 4,426 వచ్చినట్లు చెప్పారు. ఒంటరి మహిళల పిల్లలు, పాక్షిక అనాథ పిల్లలకు ధ్రువీకరణపత్రాలు త్వరితగతిన అందించాలని తహ శీల్దార్, జనన ధ్రువీకరణ పత్రాలు ఎంఇఒలు అందిం చాలని ఆదేశించారు. పిల్లలకు ఆధార్‌కార్డులు లేక పోయినా సంరక్షకుల ఆధార్ కార్డులతో దరఖాస్తులు స్వీకరించవచ్చని, తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయిన వారి పిల్లలు ఏ రైస్ కార్డులో లేకపోయినా, వారి సంరక్షకుని రైస్ కార్డుతో వారి దరఖాస్తులను స్వీకరించవచ్చని అన్నారు. రాష్ట్రంలో బాలల రక్షణ,సంరక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ పథకం గురించి సంబంధిత మండల, జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేస్తూ రాష్ట్రమంతా అవగాహనా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.

గ్రామ/వార్డు స్థాయిలోని సచివాలయం, ఉపాధ్యాయ, అంగన్వాడీ,సిబ్బందికి,వాలంటీర్లు, బాలల కోసం పని చేస్తున్న ఇతర సిబ్బంది ఇందులో భాగస్వామ్యం కావాలని ఆదేశించారు. అర్హులైన బాలలు ఈ నెల 30వ తేదీ లోపు దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఆ దరఖాస్తులను మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలించి, అర్హత కలిగిన బాలల వివరాలను రాష్ట్ర స్థాయి అధికారులకు పంపుతామని వివరించారు. అనంతరం కారంపూడిలో గ్రామ సచివాలయాన్ని సందర్శించి, బడి బయట పిల్లలను గుర్తించి వారిని బడిలోకి చేర్పించాలని మహిళా పోలీసులను ఆదేశించారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు, మండల విద్యాధికారులు, ఐసీడీఎస్ సిడిపిఒలు, సూపర్‌వైజర్లు, సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మ

టీకా నిర్వహణ తీరుపై పర్యవేక్షణ

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండలంలోని మాచాయపాలెంలోని ఆరోగ్య ఉపకేంద్రం కార్యాలయంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకా కార్యక్రమాన్ని బుధవారం ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు. వ్యాక్సిన్ వైల్ ప్రారంభించిన సమయాన్ని, వివిఎం (శీతోష్ణస్థితి) వైల్ పై లేబుల్‌ను, వ్యాధి నిరోధక టీకాల జాబితా, అత్యవసర మందుల కిట్, హబ్ కట్టర్, ఉపయోగించిన సిరంజ్‌లు , ఆర్ సి హెచ్ రిజిస్టర్స్, మాతా,శిశు సం రక్షణ కార్డుల్లో టీకా వేస్తున్న తేదీలు, అవగాహన కల్పించే పోస్టర్లు, టీకా కార్యక్రమం జరిగే ప్రదేశంలో వెంటిలేష న్‌తో మొదలైన అంశాలను ఆయన పరిశీలించారు. అదేవిధంగా సిబ్బంది చిన్నారులకు, గర్భిణిలకు టీకా వేస్తున్న విధానం, నిబంధనలను తప్పకుండా పాటిం చాలని అన్నారు. ఏ వ్యాక్సిన్ ఎప్పుడు ఇచ్చేది, ఆ వ్యాక్సి న్ ఏ వ్యాధి రాకుండా నిరోధిస్తుంది, తర్వాత డోస్ కోసం ఎప్పుడు ఇస్తారు, ఎక్కడికి రావాలి, అనుకోని సమస్యలు బిడ్డకు వస్తే ఏమి చేయాలనే వాటి గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. మాతా, శిశు సంరక్షణ కార్డును జాగ్రత్తగా భద్రపరచుకోవాలని, తర్వాత వ్యాక్సిన్‌కు వచ్చేటప్పుడు తప్పనిసరిగా వెంట తెచ్చు కోవాలని తల్లిదండ్రులకు తెలియ జేయా లని సిబ్బందికి తెలిపారు. వేసవి కాలంలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తల్లిదండ్రులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయశాంతి, సచి వాలయం ఆరోగ్య కార్యకర్త వాణి, ఆశా కార్యకర్తలు కోటేశ్వరి, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాచాయపాలెంలోని ఆరోగ్య ఉపకేంద్రం కార్యాలయంలో పర్యవేక్షిస్తున్న అధికారి శిఖా శాంసన్

రేపటి నుంచి రీ సర్వే

ప్రజాశక్తి-అమరావతి

మండలంలో ఈ నెల 27వ తేదీ నుంచి రీ సర్వే కార్యక్రమం జరుగుతుందని తహశీల్దార్ విజయశ్రీ బుధవారం తెలిపారు. జూపూడి నుంచి రీ సర్వే ప్రారంభించనున్నట్లు తెలిపారు.రీ సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మాల మహానాడు కార్యదర్శిగా గురవయ్య

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని రవ్వారం గ్రామానికి చెందిన మాలపాటి గురవయ్యను మాల మహానాడు నూజెండ్ల మండల కార్యదర్శిగా నియమించారు. మాలమహానాడు పార్లమెంట్ అధ్యక్షులు కొండ్రు విజయ్, వినుకొండ నియో జకవర్గ మాలమహానాడు ఇన్‌ఛార్జి కీర్తిపాటి వెంకటేశ్వర్లు, మండల మాల మహానాడు అధ్యక్షులు గుడిపూడి ఏసు రత్నం చేతుల మీదుగా బుధవారం నియామక పత్రం ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా గురవయ్య మాట్లా డుతూ మండలంలోని మాలల సమస్యల పై పోరాడతానని, మాల ఉద్యోగస్తులు, మహిళలు, విద్యార్థి సంఘాలను గౌరవించాలని, మండలంలోని ప్రతి గ్రామంలో అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాటు చేస్తానని, ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడతామని అన్నారు.

జడ్జి తౌషాద్ హుస్సేన్‌ను సత్కరిస్తున్న న్యాయవాద సంఘ సభ్యులు

బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జికి వీడ్కోలు

ప్రజాశక్తి - వినుకొండ

బదిలీపై వెళ్తున్న జూనియర్ సివిల్ జడ్జి ఎ.తౌషాద్ హుస్సేన్‌కు న్యాయవాద సంఘ సభ్యులు బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. న్యాయవాద సంఘ అధ్యక్షుడు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు. తౌషాద్ హుస్సేన్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా దుశ్శాలువాతో పూలమాలలతో ఆయనను సత్కరించి, జ్ఞాపికను బహుకరించారు. అనంతరం కొత్త బార్ అసోసియేషన్ బిల్డింగ్ లో ఏర్పాటు చేసిన విందులోన్యాయమూర్తి పాల్గొన్నారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘ కార్యదర్శి కె.హనుమంతరావు, కార్యవర్గ సభ్యులు మారెళ్ళ సీతారామాంజనేయులు, పీవీ రమణారెడ్డి, కాకాని నాగేశ్వరరావు, న్యాయవాదులు జాన్ లూకా, ఎమ్ ఎన్ ప్రసాద్, గంధం వెంకటేశ్వర్లు,ఎలీషా బాబు, జట్టి తిరుపతిరావు,గరికపాటి సురేష్, గంధం హరిప్రసాద్, మహమ్మద్ ఖాసిం అశోక్ బాబు,శేఖర్ బాబు తదితరులు, పాల్గొన్నారు.

ఎఎన్ఎం శ్యామలకు సన్మానం

ప్రజాశక్తి-నరసరావుపేట

ఎఎన్ఎం శ్యామలదేవిని ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా లింగంగుంట్ల-1 వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లో బుధవారం ఓ కార్య క్రమం నిర్వహించారు. కోటప్పకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ లింగంగుంట్ల ప్రజలకు 14 ఏళ్ల పాటు శ్యామల చేసిన సేవలు మరువ లేనివని అన్నారు. కోవిడ్ సమయంలో సచి వాలయ సిబ్బందికి సహాయ సహకారాలు అంద జేసి, మండలంలో ఉత్తమ ప్రతిభ కనబరచడం అభినంద నీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామ పంచా యతీ కార్యదర్శి కె.వి.ఎస్ ప్రసాద్ శ్యామల దేవిని ఘనంగా శాలువాలతో సత్కరించి పట్టు వస్త్రాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రజారోగ్య సిబ్బంది కమల కుమారి, రామయ్య, సత్యనారాయణ, పాల్గొన్నారు.

పాలిసెట్ కోచింగ్ విద్యార్థులకు పుస్తకాలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

యువతకు సత్వ ర ఉపాధి కల్పించే వాటిల్లో పాలిటెక్నిక్ కోర్సులు అగ్రస్థానంలో ఉన్నాయని సిఐటియు మండల కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు, కెవిపిఎ స్ మండల కార్యదర్శి ఎం.విల్సన్ అన్నారు. స్థానిక పండరీపురం రెండో లైన్‌లో బుధవారం ప్రజా సంఘాల కార్యాలయంలో పాలిసెట్ కోచింగ్‌కు వచ్చిన విద్యార్థులకు పుస్తకాలను పం పిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కోచింగ్ కోసం ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. 10వ తరగతి పరీక్షలు రాసిని విద్యార్థినీవిద్యార్థుళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కోచింగ్ ద్వారా శిక్షణ పొంది సీటు సంపాదించిన విద్యార్థులు పాలిటెక్నిక్ కోర్సుల ద్వారా ఎంతో మంది ఉపాధి పొందారని అన్నారు.

జై భారత్ స్కూల్ వ్యవస్థాపకుడు మృతి

ప్రజాశక్తి-క్రోసూరు

చంద్రమౌళిరెడ్డి

జై భారత్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు తిప్పిరెడ్డి చంద్రమౌళిరెడ్డి బుధవారం మృతి చెందారు. ఈ విద్యా సంస్థల అధినేత తిప్పిరెడ్డి జైనేంద్రారెడ్డి తండ్రి చంద్రమౌళిరెడ్డి. పలువురు గ్రామ పెద్దలు, వివిధ పాఠశాలల డైరెక్టర్లు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అందరికి సుపరిచితుడు అయిన చంద్రమౌళిరెడ్డికి వివాదరహితులు. దూర ప్రాంతాల్లో స్థిర పడ్డ పూర్వ విద్యా ర్థులు, ఉపాధ్యాయ బృందం చంద్రమౌళిరెడ్డి కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తమ సంతాపం తెలిపారు. చంద్రమౌళిరెడ్డి అంత్యక్రియలు ఈ నెల 28 న జరగనున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు జయపాల్‌ను సన్మానిస్తున్న మంత్రి

వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా జైపాల్

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

వైసిపిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు, సముచిత స్థానం ఉంటాయని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ధూళిపాళ్ల గ్రామానికి చెందిన చిలక జైపాల్ పల్నాడు జిల్లా వైసిసి ఎస్సీ సెల్ అధ్యక్షులుగా ఎంపికైన సందర్భంగా బుధవారం ఆయనను మంత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గాల నాయకులను కలుపుకొని పార్టీకి మేలు జరిగేలా చూడాలని అన్నారు. జైపాల్ మాట్లా డుతూ సమిష్టి కృషితో పార్టీ కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు, ఎస్సీలను చైతన్యం చేసేందుకు కృషి చేస్తానన్నారు. జైపాల్‌కు అభినందనలు తెలిపిన వారిలో పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ అచ్యుత శివప్రసాద్, నకరికల్లు, రాజు పాలెం, ముప్పాళ్ళ ,పట్టణ, రూరల్ మండ లాల జెసిఎస్ ఇన్చార్జులు ఎం.ప్రవీణ్‌రెడ్డి, పి.అశోక్, బి.వెంకటరెడ్డి, కె.స్వాతి, ధూళిపాళ్ల సొసైటీ చైర్మన్ ఎన్.శివన్నారా యణ, రవితేజ ఉన్నారు.

విభిన్నప్రతిభావంతుల హక్కుల పరిరక్షణకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ, నిబంధనలు సక్రమంగా అమలు జరిగేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి నిరంతరం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణ నిబంధనల అమలు కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిబంధనలు రూపొందించిందని, క్షేత్రస్థాయిలో వీటి అమలును పర్యవేక్షించేందుకు జిల్లా

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

స్థాయిలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసిందన్నారు. వైద్యశాలలో వారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, పబ్లిక్ ప్రాంతాలలోనూ వారికి అనుకూలమైన విధంగా మౌలిక సౌకర్యాల కల్పనకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. విభిన్న ప్రతిభావంతులకు సదరన్ సర్టిఫికెట్ల మంజూరుపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించటానికి ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటుకు డీసీహెచ్‌ఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని మానసిక వైద్యవిభాగంలో స్పీచ్ థెరపి, బిహేవియర్ థెరపీ వైద్యుల నియమాకంకు ప్రతిపాదనలు అందించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ, విభిన్న ప్రతిభాంతుల శాఖ ఏడీ సువార్త, డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావాణ బాబు, అధికారులు పాల్గొన్నారు.

సిజిజిబికి రూ.232 కోట్ల ఆదాయం

బ్యాంకు చైర్మన్ కామేశ్వరరావు

ప్రజాశక్తి-గుంటూరు

చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు 2023 ఆర్థిక సంవత్సరంలో మంచి పనితీరు కనబరిచినట్లు బ్యాంకు చైర్మన్ టి.కామేశ్వరరావు తెలిపారు. బుధవారం బ్యాలెన్స్ షీట్ విడుదల చేశారు. చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ 249 శాఖలతో అవిభక్త గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో పనిచేస్తుందని, 87 ఎటిఎంలు, 245 బిజినెస్ కరస్పాండెంట్లను కలిగి ఉందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో రూ.232 కోట్ల నికర లాభాన్ని ఆర్జించిందని, బ్యాంక్ గత సంవత్సరం కన్నా 19.50 శాతం

చైర్మన్ కామేశ్వరరావు

వృద్ధి రేటుతో, నిర్వహణ లాభం రూ.321 కోట్లు సంపాదించిందని వెల్ల డించారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో గతేడాది కన్నా 19.77 శాతం వృద్ధి రేటును సాధించి, 2023 మార్చి 31 నాటికి రూ.17582 కోట్ల మొత్తం వ్యాపారం చేసిందని వివరించారు. ఇదే కాలానికి డిపాజిట్లు, రుణాల వృద్ధి రేటు వరుసగా 17.45శాతం, 22.05 శాతంగా ఉందన్నారు. 2021-22లో రూ.7287 కోట్లు డిపాజిట్లు రాగా 2022-23లో రూ.8559 కోట్లకు, రుణాలు రూ.7393 నుండి రూ.9023 కోట్లకు పెరిగాయన్నారు. ప్రాధాన్యతా రుణాల కింద రూ.7903.51 కోట్లు, అందులో స్వల్పకాలిక వ్యవసాయ రుణాల కింద రూ. 5816.11 కోట్లు, స్వయం సహాయక బందాలకు రూ. 1787.48 కోట్లు అందించిమన్నారు. 10267 మంది కౌలు రైతులకు బ్యాంకు రూ. 97.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 20 కొత్త శాఖలను ప్రారంభించడం ద్వారా బ్యాంకు యొక్క పరిధిని మరింత విస్తరించాలని బ్యాంకు ప్రతిపాదించిందన్నారు. ఎంఎస్‌ఎంఇ బ్యాంకింగ్ ఎక్సలెన్స్ అవార్డు 2022 కింద బ్యాంక్ బెస్ట్ రీజినల్ రూరల్ బ్యాంక్ విజేతగా నిలిచిందని తెలిపారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి

పట్టణంలోని ఇందిరానగర్లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని బుధవారం టిడిపి నాయకులు ప్రారంభించారు. వేసవికాలంలో పాదాచార్ల దాహం తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడే విధంగా ప్రారంభించినట్లుగా టిడిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టీ. జానకి దేవి, ఏ. భూలక్ష్మి, ఎం. వెంకటేశ్వరావు, గోశాల రాఘవ, భోగి వినోద్, వాకా మాధవరావు, పి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కబల్ల బండిని అందజేస్తున్న టిడిపి నాయకులు

చెక్కబల్ల బండ్లు, టిఫెన్ బండ్లు అందజేత

ప్రజాశక్తి - తాడేపల్లి

పట్టణంలో బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా లోకేష్, తుమ్మల లీలాకుమార్ ప్రసాద్ సంయుక్తంగా 20 మంది చిరు వ్యాపారులకు టిఫెన్, చెక్కబల్ల బండ్లు, ఇస్త్రీ బండ్లు అందజేశారు. వీరందరూ తమ జీవనోపాధికి బండ్లు కావాలని పెట్టుకున్న అర్జీపై వారు స్పందించి బండ్లు అందజేసినట్లు టిడిపి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి డి దాస్, నియోజకవర్గ పరిశీలకులు సత్యన్నారాయణ, ఎ మురళి, బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో కెఎల్‌యు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

విశాఖపట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయంలో ఈ నెల 22, 23 తేదీలలో జరిగిన 10వ రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ -2023 పోటీలలో కెఎల్‌యు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చారని కెఎల్ విశ్వవిద్యాలయ విద్యార్థి సంక్షేమ విభాగ అధిపతి డాక్టర్ చప్పిడి హనుమంతరావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ విశ్వవిద్యాలయంలో బి ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బిట్టు కుమార్, బిఎస్‌సి వ్యవసాయం ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్.వి.అశ్వినిలు మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకం కైవసం చేసుకోగా, బి.ఫార్మసీ ద్వితీయ సంవత్సరం చదువుతున చందన్ కుమార్, ట్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చంద్రశేఖర్, ఫార్మాడి మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.కౌబాయ్‌లు

విద్యార్థులను అభినందిస్తున్న చప్పిడి హనుమంతరావు

ద్వితీయ స్థానాలలో నిలిచి రజత పథకాలను సాదించారని అన్నారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ఫీజుల రాయితీలను కూడా కల్పిస్తున్నామన్నారు. అనంతరం విశ్వవిద్యాలయ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో వైస్ చాన్సులర్ డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్, డాక్టర్ కె.సుజాత, వ్యాయామ అద్యాపకులు విద్యార్థులను అభినందించారు.

రెండ్రోజులుగా సరఫరా కాని తాగునీరు..

పజాశక్తి-తాడేపల్లి:గత రెండు రోజల నుంచి తాడేపల్లి ఒకటో వార్డు, బోసుబొమ్మ సెంటర్‌లలో మున్సిపల్ ట్యాపుల ద్వారా తాగునీరు రావడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీరు కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇటీవల కొత్తూరు ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి ఆర్‌ఎంఎస్ కాలనీ ఓవర్ హెడ్ ట్యాంకు వరకు తాగునీరు మెయిన్ పైపులైన్ వేసే పనులు అధికారులు చేపట్టారు. ఒకటో వార్డు మసీదు ఎదురుగా పైపులైన్ పగిలి నీటి సరఫరా ఆగిపోయింది. తాగునీటి సరఫరా బుధవారం పునరుద్ధరించే సమయానికి బోసుబొమ్మ సెంటర్‌లో పైపు పగిలిపోయింది. దీంతో మంగళ, బుధ వారాల్లో మున్సిపల్ ట్యాపుల ద్వారా ఇళ్లలోకి వస్తున్న తాగునీరు రాక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది తమ ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నారు. వెంటనే మరమ్మతులు పూర్తి చేసి తమకు తాగునీరు అందే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

ఇంజనీరింగ్ అధికారుల స్పందన

తాగునీటి సమస్యపై ఇంజనీరింగ్ అధికారులు స్పందించారు. మంగళవారం మెయిన్‌లైన్ పైపులైను పగిలిపోవడంతో తాగునీళ్లకు అంతరాయం ఏర్పడిందని తెలిపారు. బుధవారం మద్యాహ్నానానికి తాగునీళ్లు ఇచ్చామని, మరోచోట పైపులైను పగిలినందువల్ల నీటి సరఫరా చేయలేకపోయామని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బుధవారం రాత్రికి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

డ్వాక్రా మహిళలకు రుణాలు అందజేత

ప్రజాశక్తి -దుగ్గిరాల: మండల కేంద్రం దుగ్గిరాలలోని జిడిసిసి బ్యాంక్ వారు తెనాలి మండల రూరల్ గ్రామం కొలకలూరుకు చెందిన డ్వాక్రా మహిళలకు 4.20 కోట్ల రూపాయలు రుణాలను బుధవారం అందజేశారు. 21 గ్రూపులకు ఒక్కొక్క గ్రూపునకు రూ.20 లక్షలు చొప్పున అందజేసినట్లు బ్యాంక్ మేనేజర్ ఎస్ శ్రీనివాసరావు తెలిపారు. కొలకలూరు సొసైటీకి కూడా దుగ్గిరాల బ్యాంకు పరిధిలోనికే వస్తుందని ఆయన అన్నారు.

పేరెంట్స్ కమిటీతోనే సామాజిక తనిఖీ

ప్రజాశక్తి- పొన్నూరు రూరల్

పేరెంట్స్ కమిటీలతోనే పాఠశాలలో సామాజిక తనిఖీ నిర్వహించాలని ఎంఈఓ ఆర్ శోభచంద్ అన్నారు. బుధవారం మండలంలో ఎంఆర్‌సిలో రాష్ట్ర శిక్ష కో-ఆర్డినేటర్ అమరావతి ఎస్‌పిడి ఆదేశాల మేరకు పాఠశాలలో సామాజిక తనికీలపై పాఠశాల ప్రాధానోపాధ్యాయులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మండల విద్యాశాఖాధికారి శోభా చంద్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ఉన్నం ప్రసాద్ శిక్షణ కార్యక్రమంలో అందరి ఉపాధ్యాయల చేత యాప్‌ను డౌన్లోడ్ చేయించి యాప్‌ని ఎలా నిర్వహించాలో అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాల పరిధిలో పేరెంట్స్ కమిటీ సభ్యులకు ఒకరోజు శిక్షణ ఇచ్చి సామాజిక తనిఖీలు పట్ల అవగాహన కలిగించి సామాజిక తనిఖీల రిపోర్టులను ఈ సర్వే యాప్‌లో 29వ తేది లోపు అప్లోడ్ చేయాల్సిందిగా విద్యా శాఖధికారి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో డైట్ కళాశాల లెక్చరర్ అజయకుమార్, జిల్లా రిసోర్స్ పర్సన్ ఎం.ఏడుకొండలు ఉన్నం ప్రసాద్, వివిధ పాఠశాలల నుంచి 86 ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అవి అక్రమ నిర్మాణాలు కావు

పెదనందిపాడులో గుంటూరు ఆర్‌డిఒ ప్రభాకర్‌రెడ్డి

ఆర్‌డిఓ ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి పెదనందిపాడు: పెదనండిపాడు గ్రామంలో127సర్వే నెంబర్‌లో శ్మశాన భూమిలో ఇళ్ళు అక్రమంగా నిర్మించుకున్నారని గ్రీవిన్స్‌లో ఒక వ్యక్తి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి ప్రభాకర్ రెడ్డి గ్రామంలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1934లోనే ఆసేర్వే నెంబర్ సబ్ డివిజన్ అయిందని చెప్పారు. కనుక ఆ సర్వే నెంబర్‌లో కట్టుకున్న ఇళ్లు అక్రమ కట్టడాలు కాదని సక్రమ కట్టడాలేనని విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. ఆ సర్వే నెంబర్లలో నివాసం ఉంటున్న ప్రజలు మీడియాతో మాట్లాడుతూ ఒక వ్యక్తి కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తూ, పిటిషన్లు పెడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ సుభాని

ముస్లిమ్ మైనార్టీల రిజర్వేషన్లు రద్దు తగదు

ప్రజాశక్తి -దుగ్గిరాల: బిజెపి అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా తెలంగాణలో చేసిన ప్రసంగం సరైనది కాదని ముస్లింల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని లౌకిక రాజ్యాంగ పరిరక్షణ సభ్యులు షేక్ సుభాని అన్నారు. స్థానిక ముర్తుజా నగర్‌లో బుధవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా వారి స్థితిగతులను బట్టి అన్ని వర్గాల వారికి రిజర్వేషన్లు అందాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయమని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేసిన విషయంలో సుప్రీంకోర్టు స్టే విధించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. దేశంలో ప్రజల మధ్య మత విద్వేశాలు సృష్టించకుండా ప్రజల అభ్యున్నతి కోసం బిజెపి ప్రభుత్వం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ రషీద్ షేక్ జానీ షేక్ హుస్సేన్ పఠాన్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

పాతగుంటూరులో సంఘీభావం తెలుపుతున్న మహిళలు, ఐద్వా నాయకులు

రెజ్లర్ల ఆందోళనకు ఐద్వా సంఘీభావం

ప్రజాశక్తి-గుంటూరు

ఢిల్లీలో జరుగుతున్న రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాతగుంటూరు, శ్రామిక నగర్‌లో మహిళలు నిరసన తెలిపారు. రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని, పోక్సో చట్టంలోని సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి, ఎంపి పదవి నుండి తొలగించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, నగర అధ్యక్షురాలు రమణ డిమాండ్ చేశారు. కృష్ణ, బుజ్జి, అను రాధ, సిఐటియు నాయకులు రమేష్ పాల్గొన్నారు.

గుంటూరులో మెగా చెక్కును విద్యార్థులకు అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

నరసరావుపేటలో మెగా చెక్కును విద్యార్థులకు అందచేస్తున్న కలెక్టర్ తదితరులు

గుంటూరులో రూ.35.27 కోట్లు, పల్నాడులో రూ.37.07 కోట్లు

విద్యార్థుల తల్లుల ఖాతాల్లో వసతి దీవెన జమ

ప్రజాశక్తి-గుంటూరు

జగనన్న వసతి దీవెన పథకం కింద మొదటి ఆరు నెలలకు సంబంధించి గుంటూరు జిల్లాలో 36,697 మంది విద్యార్థులకు రూ.35.27 కోట్లు జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల నుంచి సిఎం జగన్మోహన్‌రెడ్డి జగనన్న వసతి దీవెన నిధులు జమ చేసే కార్యక్రమం నిర్వహించగా గుంటూరు కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాసనమండలిలో చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ హెనీక్రిస్టినా, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదార్లకు మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, రాష్ట్ర కృష్ణ బలిజ పూసల కార్పొరేషన్ చైర్మన్ కోలా భవానీ మణికంఠ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

వసతి దీవెన కింద పల్నాడు జిల్లాలో 38,404 మంది విద్యార్థులకు రూ.37.07 కోట్లు జమైనట్లు పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలను నుండి కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, సాంఘిక సంక్షేమ అధికారి ఓబులు నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు విడతలుగా ఐటిఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర కోర్సుల విద్యార్థులకు రూ.20 వేల చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుందని వివరించారు.

విద్యార్థులను అభినందిస్తున్న శ్రీకూర్మనాథ్

ఇంటర్ ఫలితాల్లో విజ్ఞాన్ విజయభేరి

ప్రజాశక్తి-గుంటూరు: ఇంటర్ ఫలితాల్లో తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ల శ్రీకూర్మనాథ్ తెలిపారు. బుధవారం వడ్లమూడిలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.మోహనరావు మాట్లాడుతూ సీనియర్ ఇంటర్ విద్యార్థులు కేవీఎల్ విష్ణువర్ధన్ 988, జీ.విష్ణువర్ధన్ బాబు 987, కే.వెంకట శివప్రణయ్ 986, ఆర్. శివకుమార్ 985, ఎమ్.వరుణ్ 985, పీ,బాలాజీ 985, జే.అజయ్ కుమార్ 985, కేఎన్ఎమ్‌హెచ్ శశాంక్ 983, ఎం.పవన్ సాయి 982, ఏ.తరుణ్ మాధవ్ 981, కేహెచ్ వర్ధన్ చౌదరి 981, డీ.నీరజ్‌బాబు980, టీ.వెంకట రమణ 980 మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్‌లో టీ.సంజయ్ తేజ 463, ఏ.రోహన్ 463, టీసీ చంద్రశేఖర్ 463, ఐ.హనీత్ 462, కే. నాగసాయి 462, ఎస్.అరవింద్ కుమార్ 462, జీడీవీజీ పుల్లారెడ్డి 462, ఎమ్.వివేక్ పూజిత్ కుమార్ 462, బీ.హేమంత్ 462, సీహెచ్ వెంకట ఉదయ్ ఆదిత్య 462, బి.యోగవిజయ్‌కుమార్ 462, జీ.శశిధర్, పీ,కౌశిక్ సాయి కుమార్ 462, వై.లక్ష్మీపతి 462 మార్కులు సాధించారు. ఆయా విద్యార్థులను విజ్ఞాన్స్ ఛైర్మన్ డాక్టర్ లావురత్తయ్య తదితరులు అభినందించారు.

ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య ప్రభంజనం

ఎంపిసి కె శివాని

వై లక్ష్మీ తులసి

ఎం విద్యావైష్ణవి

ఎంపిసి జి భవ్య

ఎంపిసి భవ్యశ్రీ

బైపిసి ఎ హిమజ

బైపిసి కె గోపినాథ్

ఎస్‌డి అబ్దుల్ కరీం

ప్రజాశక్తి-గుంటూరు :ఇంటర్ ఫలితాలలో శ్రీ చైతన్య గుంటూరు జిల్లాలో తన సత్తా చాటిందనిఎగ్జిక్యూటివ్ ఏ.జి.యం. దుర్గాప్రసాద్ తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో స్టేట్ హైయ్యస్ మార్కులు సాధించారన్నారు. ఎంపిసి విభాగంలో జి.భవ్య 470కి గాను 467, బైపిసి విభాగంలో సయ్యద్ అబ్దుల్ కరీమ్ 440 మార్కులకుగాను, 437 సాధించి, మొదటి స్థానంలో నిలిచారన్నారు. అలాగే జూనియర్ ఎంపిసిలో వై.లక్ష్మీ తులసీ, యం.వింధ్యవైష్ణవి 465 మార్కులు సాధించారన్నారు. బైపిసిలో అనన్య, ఎ.హిమజ, కె.గోపీనాథ్ 435 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో ఎంపిసి విభాగంలో కె.శివాని 991 మార్కులు, కె.భవ్యశ్రీ 990 మార్కులు, బైపిసి విభాగంలో షేక్.ఆరిఫా 990 మార్కులు ఎన్.సాయి జాహ్నవి 989 మార్కులు సాధించారన్నారు.

గుంటూరులోని విద్యాసంస్థలన్నింటిలోను శ్రీచైతన్య అగ్ర స్థానంలో నిలిచిందని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను దుర్గాప్రసాద్, డీన్స్ కిషోర్ కుమార్, చంద్ర శేఖర్, క్రిష్ణ, ప్రిన్సిపాల్స్ మోహనరావు, మునీర్ బాషా తదితరులు అభినందించారు.

ఎస్ సాయి జాహ్నవి

బైపిసి వి అనన్య

ఎస్‌కె అరీఫా

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ

ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన భాష్యం విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు :ఇంటర్ ఫలితాల్లో భాష్యం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. జూనియర్ ఎంపిసి విభాగంలో కె.మోహగాయత్రి, సిహెచ్ కీర్తి, జి.చంద్రలేఖ్య, వి.భాస్కర పద్మావతి, ఎ.శశిస్తుతిక, సిహెచ్.కనకవర్షిణి, జి.ప్రీతికచౌదరి, కె.హాసినిదేవి, జి.ప్రణయిలు 470 మార్కులకుగాను 465 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. జూనియర్ ఎంబిసిలో మొత్తం 116 మంది 460కిపైగా మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపిసి విభాగంలో ఎ.విష్ణువర్ధిని 1000 మార్కులకుగాను 991, టి.హేమలత 990, సిహెచ్.లక్ష్మీసాహితి 990, జి.లిఖిత 990 మార్కులు సాధించారని, సీనియర్ ఎంపిసిలో మొత్తం 34 మంది 980కిపైగా మార్కులు సాధించారని వెల్లడించారు.

జూనియర్ బైపిసి విభాగంలో భాష్యం మెడెక్స్ విద్యార్థులు ఎం.త్రిష 440 మార్కులకుగాను 434, ఎ.హెచ్.లాలిత్య ఎన్.రక్షిత, కె.సుమన్విత, జి.జ్ఞానలక్ష్మీచందన, టి.వర్షిత 433 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని అన్నారు. మొత్తం 14 మంది విద్యార్థులు 430 మార్కులకుపైగా సాధించారన్నారు. సీనియర్ బైపిసి విభాగంలో ఎ.చార్మిసంజన 1000 మార్కులకుగాను 981, పి.రూపేష్‌కుమార్ 980 మార్కులు సాధించారన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయాలు సాధించటానికి అత్యుత్తమ విద్యా ప్రణాళికలే కారణమని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కృషి ఎంతో ఉందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను భాష్యం రామకృష్ణ, డైరెక్టర్ హనుమంతరావు అభినందించారు.

ఎల్‌జి బెస్ట్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి - గుంటూరు : స్థానిక ఇన్నర్ రింగురోడ్డులో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ బెస్ట్ షాప్‌ను రీజినల్ బిజినెస్ హెడ్, ఏపీ వెంకట కృష్ణాజీ కరాటం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ షోరూమ్‌లో అన్ని రకాలైన గృహోపకరణ ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ బ్రాంచ్ మేనేజర్ విజయవాడ పి.కిషోర్‌బాబు, మట్టుపల్లి అప్లయన్స్ అధినేత మట్టుపల్లి సాయి మాట్లాడుతూ కస్టమర్లకు కావాల్సిన సర్వీసెస్, బంపర్ డ్రా కూపన్స్ కచ్చితమైన బహుమతులు లభిస్తాయని చెప్పారు.

ప్రపంచ మేథో సంపత్తిపై తిరుమలలో సదస్సు

ప్రజాశక్తి - నరసరావుపేట

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ప్రొఫెసర్ ఇందు పవన్ కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ

విద్యార్థుల్లోని నైపుణ్యాలను, సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడమే ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసి) ఉద్దేశమని కెఎల్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ కొండూరి ఇందు పవన్‌కుమార్ అన్నారు. 'ప్రపంచ మేథో సంపత్తి' అంశంపై మండలంలోని తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో ఐఐసి ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇందు పవన్ కుమార్ మాట్లాడుతూ మేథో సంపత్తి గురించి వివరించారు. క్యాంపస్‌లో ఇన్నోవేషన్ ప్రమోషన్ ఎకో-సిస్టమ్‌కు దారితీసే అనేక విధానాల ద్వారా ఆవిష్కరణలను ప్రోత్సహించాలన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు నిర్వహించే వినూత్న ప్రాజెక్ట్‌లను వెలుగులోకి తెచ్చేందుకు ఐఐసి కృషి చేస్తుందని చెప్పారు. పరిశ్రమల సందర్శన, విద్యార్థులకు వచ్చిన ఆలోచనలపై పోటీలు నిర్వహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ మేథో హక్కుల ద్వారా సంపద సృష్టిపై నిర్దేశించిన వివిధ ఆవిష్కరణలు, వ్యవస్థాపకత-సంబంధిత కార్యకలాపాల నిర్వహణకు ఇటువంటి సదస్సులు దోహదం చేస్తాయన్నారు. అనంతరం పీడీఆర్ మూర్తి, సిహెచ్.నాగేశ్వరరావు, ఐఐసి కన్వీనర్ డాక్టర్ కె.సతీష్, డాక్టర్ జి.రాజు మాట్లాడారు. సదస్సు నిర్వహణపై కళాశాల చైర్మన్ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, కరస్పాండెంట్ ఆర్.సత్యనారాయణ, వైస్‌చైర్మన్ బి.నాగేశ్వరరావు, కోశాధికారి డి.బ్రహ్మానందం అభినందించారు.

హెటిరో ప్రాంగణ ఎంపికల్లో 24 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజీలో హెటిరో సంస్థ బుధవారం నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో 24 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.నాగేశ్వరరావు తెలిపారు. బిఎస్‌సి విద్యార్థులు 14 మంది రూ.2.70 లక్షల వార్షిక వేతనంతో, ఎంఎస్‌సి విద్యార్థులు 10 మంది రూ.2.90 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యారన్నారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, కరస్పాండెంట్ జె.మురళీమోహన్, పీజీ కోర్సుల డైరెక్టర్ ఎస్ఆర్‌కె ప్రసాద్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ వై.సురేష్‌బాబు అభినందించారు.